# తమిళనాడు పాలిటిక్స్ తెస్తావా?.. ముందు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయి

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల సవాల్

**చండూరు,ఆగస్టు17(వుదయం):**

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి తెలంగాణ, మునుగోడు ప్రజలపై నిజంగానే ప్రేమ ఉంటే ధర్నాలు, సమ్మెల్లో కూర్చోవాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మంత్రి కావాలని ఆరాటపడటం తప్ప, నియోజకవర్గంలో పనులు చేయడం ఆయనకు చేతకావడం లేదని ఘాటుగా విమర్శించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం చండూరులో నిర్వహించిన భారీ ధర్నా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ''నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే చండూరును మున్సిపాలిటీ, రెవెన్యూ డివిజన్‌గా మార్చా. చౌటుప్పల్‌ను కూడా మున్సిపాలిటీ చేసి రెవెన్యూ డివిజన్ హోదా తెచ్చా. కానీ రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు'' అని ధ్వజమెత్తారు. 'తమిళనాడు రాజకీయాలు ఇక్కడ తీసుకొస్తా'నని ఉచిత సలహాలు ఇస్తున్న రాజగోపాల్‌రెడ్డికి కౌంటర్ ఇస్తూ.. ''అరేయ్ భాయ్! నువ్వు తమిళనాడు రాజకీయాలు తీసుకురావాలంటే ముందు నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయి'' అని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో 'పొంకనాల పోశెట్టి' అంటే ఎవరిని అడిగినా రాజగోపాల్‌రెడ్డేనని చెప్తారని ఎద్దేవా చేశారు. ఆయన ఒరిజినల్ కాంగ్రెస్ నాయకుడిని అని చెప్పుకోవడంపై మండిపడుతూ, ఒకసారి పార్టీ మారిన ఆయన ఒరిజినల్ ఎలా అవుతారని ప్రశ్నించారు. ప్రాంతానికి జీవనాడి అయిన డిండి జలాల సాధనపై పోరాడటం రాజగోపాల్‌రెడ్డికి చేతకావడం లేదని విమర్శించారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రతి మండలానికి, మున్సిపాలిటీకి ఒక 'షాడో ఎమ్మెల్యే'ను తయారు చేశారని కూసుకుంట్ల ఆరోపించారు. ''రాబోయే రోజుల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ టికెట్లు ఇస్తామని నమ్మబలికి వారిని కార్లలో తిప్పుకుంటున్నారు. ఈ షాడో ఎమ్మెల్యేల ద్వారా నియోజకవర్గంలోని ఆస్పత్రులు, కంపెనీలు, కాంట్రాక్టర్ల నుంచి భారీగా వసూళ్లకు పాల్పడుతూ ఆ సొమ్మును ఎమ్మెల్యేకు చేరవేస్తున్నారు'' అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంకా రెండేళ్లు మాత్రమే ఈ పదవిలో ఉంటారని, ఆ తర్వాత వచ్చేది



మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

**కల్యాణలక్ష్మిని నిలిపివేసే కుట్రలను తిప్పికొడతాం:**

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కొండంత అండగా నిలిచిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను నిలిపివేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, వీటిని సమర్థవంతంగా అమలు చేసే వరకు పోరాడతామని ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. పథకాలను కాపాడుకునేందుకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని హామీ ఇచ్చారు.

ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, చండూరు పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, కొంరెడ్డి మధు, సమా సుజాత యాదవరెడ్డి, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం,మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్ , మాజీ ఎంపీపీ పల్లె కళ్యాణి, బొడ్డు సతీష్, వెంకన్న, దశరథ, ఇరిగి రామకృష్ణ, రామన్న, సంతోష్ గుప్తలతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని కొనసాగించాల్సిందే

- తులం బంగారం ఇవ్వాల్సిందే
- మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

**అశ్వారావుపేట , ఆగస్టు 17, (వుదయం ప్రతినిధి)**



అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు నాయకులతో కలిసి కేటీఆర్ ఆదేశాల మేరకు నిరసన చేపట్టారు.డిమాండ్లతో కూడిన మెమొరాండంని తహశీల్దార్ గారికి అందజేశారు. ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన వెంటేనే పేద కుటుంబాల్లో ఆడబిడ్డ వివాహం ఎంతటి ఆర్థిక భారమో గుర్తించిన గౌ.కెసిఆర్ గారు 2014 అక్టోబర్ 02న కళ్యాణ లక్ష్మీ – షాది ముబారక్ పథకాన్ని ప్రారంభించారని.ప్రారంభంలో 51వేలుగా ఉన్న ఆర్థిక సహాయం తర్వాత 1,00,116కు పెంచారని.ప్రభుత్వమే ఒక కుటుంబ సభ్యుడిగా భాగస్వామిగా నిలబడిందని.సుమారు 13లక్షల మంది ఆడబిడ్డలకు కెసిఆర్ గారు మేనమామలా సహాయాన్ని అందించారని.ఆడబిడ్డలకు గొప్ప వరంగా ఈ పథకం నిలిచిందని.ఈ పథకానికి జాతీయ స్థాయిలో ప్రశంసలు సైతం లభించిందని.2023 ఎన్నికల సమయంలో కెసిఆర్ గారు కేవలం లక్ష మాత్రమే ఇస్తున్నారు నేను గెలిచిన రోజు నుంచి లక్షతో పాటి తులం బంగారం కూడా ఇస్తానని ఆడబిడ్డలను నమ్మబలికి నేడు అధికారంలోకి వచ్చాక హామీని అమలు చేయకపోగా..ఇప్పటికే అమలులో ఉన్న పథకాన్ని ప్రశ్నార్ధకంగా మార్చేసిందని.ఆడబిడ్డలు సైతం తులం బంగారం గురించి స్థానిక కాంగ్రెస్ శాసనసభ్యులను ప్రశ్నిస్తున్న విషయం తెలుసే కావాలని ఈ పథకాన్ని ఎత్తివేయటానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.కెసిఆర్ గారి ప్రభుత్వంలో 30రోజుల్లో ఆర్థిక సహాయం అందితే నేటి ఈ రేవంత్ ప్రభుత్వంలో పెళ్ళై పిల్లలు పుట్టినా ఆర్థిక సహాయం అందడం లేదని.కార్యాలయాల చుట్టూ తిరగలేక ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని గుర్తుచేశారు.హైకోర్టులో గడువు లభించినప్పటికీ కౌంటర్ ఎందుకు వెయ్యలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి,మంత్రులు లేదా ప్రభుత్వ కీలక కేసుల్లో ప్రైవేట్ న్యాయవాదుల సేవలు తీసుకునే ప్రభుత్వం పేద ఆడబిడ్డల హక్కులకు సంబంధించిన పథకం విషయంలో ఎందుకు సరిగ్గా స్పందించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.కావాలనే ఆలస్యం చేసి పథకాన్ని నిలిపివేయాలనే ఆలోచనను మానుకోవాలని.పెండింగ్ లో ఉన్న అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఆలస్యం లేకుండా ఆర్థిక సహాయం విడుదల చెయ్యడంతో పాటు.హైకోర్టు కేసులో ప్రభుత్వం తీసుకున్న చర్యలపై స్పష్టత ఇవ్వాలని.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తులం బంగారం హామీని ఎప్పుడు,ఎలా అమలు చేస్తుందో స్పష్టమైన ప్రకటన చెయ్యాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ZPTC జూపల్లి రమణారావు,మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి,యువిఎస్ ప్రకాశ్ రావు,సంక ప్రసాద్,సర్పంచ్ నాగమణి,మాజీ సర్పంచ్ నారం రాజ్ శేఖర్,దుర్గయ్య,కలపాల బాబురావు,ఆరేపల్లి రాంబాబు,వెలేటి పార్వతి, శెట్టిపల్లి రఘురాం,శ్రీదేవి,కృష్ణ,చందా లక్ష్మి నర్సయ్య,నరసింహం,కుమార స్వామి, చిన్నంశెట్టి రాంబాబు,అలా రాంబాబు,సాయిల వెంకటేశ్వరరావు,ఆసిఫ్, రెహ్మాన్,చిప్పనపల్లి శ్రీను,దుర్గయ్య,కుప్పల కృష్ణ,వెంకటేశ్వరరావు, రవి,వెంకటేష్,తల్లాడ వెంకటేశ్వరరావు,రాంబాబు,కూరపాటి నరేష్,రమేష్, ధర్మ,వెంకన్న, డాక్టర్ వెంకటేశ్వరరావు,ముక్కయ్య,బన్ను,ప్రదీప్ తదితరులు ఉన్నారు.

## వంద పడకల హాస్పిటల్ లో సౌకర్యాలు కల్పించాలి

- సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు

**మధిర, ఆగస్టు 17, వుదయం ప్రతినిధి:**





భారత కమ్యూనిస్టు మార్క్ లిస్ట్ పార్టీ సిపిఎం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మధిర వంద పడకల హాస్పిటల్ ను సందర్శించడం జరిగింది. వంద పడకల హాస్పిటల్ లో సిపిఎం పార్టీ బృందానికి పేషెంట్లు అనేక సమస్యలను వివరించడంతో పాటు ప్రత్యేకంగా కొన్నిటిని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు పాటు బృందం పరిశీలించి, మరికొన్ని విషయాలను హాస్పటల్ సూపరెంటెంట్ రవిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ,మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ మధిరలో వంద పడకల హాస్పటల్ పై డిప్యూటీ సీఎం మల్లీ భట్టి విక్రమార్కు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని, ఈ హాస్పిటల్ పేరుకు మాత్రమే వంద పడకల హాస్పిటల్ అని ఈ హాస్పిటల్ లో కనీసం ఇరవై పడకల హాస్పిటల్ లో ఉన్న సౌకర్యాలు కూడా లేవని,యాభై రెండు మంది డాక్టర్స్ ఇక్కడ పని చేయవలసి ఉండగా కేవలం పన్నెండు మంది మాత్రమే పనిచేస్తున్నారని, ముప్పై రెండు మంది స్టాఫ్ నర్స్ ఉండవలసిన ఉండగా పదిహేను మంది మాత్రమే పనిచేస్తున్నారని, డెంటల్ డాక్టర్ ఉన్నా కానీ ఆ డాక్టర్ కి కావలసిన పరికరాలు కానీ పే సెంటర్ ను పరిశీలించడానికి కనీసం చేయరు కూడా లేదని ఇట్లాంటి పరిస్థితుల్లో వంద పడకల ఆసుపత్రి ఉన్నదన్నారు. ఈ హాస్పిటల్ నిర్మాణానికి మొత్తం ముప్పైనాలుగు కోట్లు వెచ్చించగా వాటిలో ముప్పై కోట్లు బిల్డింగ్ నిర్మాణానికి నాలుగు కోట్లు హాస్పటల్లో ఉన్న ఎక్విప్మెంట్ కోసం వినియోగించవలసి ఉండగా వాటిని నేటికీ పూర్తిస్థాయిలో కొనుగోలు చేయలేదు. వంద పడకల హాస్పిటల్ ని డిప్యూటీ సీఎం సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడని ఇప్పటికైనా అక్కడ కావలసిన కనీస అవసరాలను ఏర్పాటు చేయాలని గతంలో వంద పడకల ఆసుపత్రిలో ప్రారంభించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలను నిర్వహించిన ఫలితంగానే దానిని ప్రారంభించారని, ప్రారంభించిన కానీ దానిలో కనీస సౌకర్యాలు నేర్పరచటంలో ఈ ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఇప్పటికైనా వంద పడకల హాస్పిటల్ లో ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాలను కల్పించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పట్టణ కార్యదర్శి పడకంటి మురళి మండల కార్యదర్శి మందా సైదులు, మల్లారం సర్పంచ్ మందర ఉపేంద్ర, నాయకులు అనుముల భాస్కరరావు పెట్టి వెంకటరావు తేలపోలు రాధాకృష్ణ, కోట్ల శంకర్రావు కిషోర్ ధనలక్ష్మి వద్దండు పట్టణ మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీ ప్రజల సమస్య తీర్చిన రామన్నపాలెం

**గ్రామపంచాయతీ పాలకవర్గం**

**సత్తుపల్లి ఆగస్టు 17 ( వుదయం ప్రతినిధి)**






వేంసూరు మండల పరిధిలోని రామన్నపాలెం నుండి ఎస్సీ కాలనీకు వెళ్లే రహదారిలో విద్యుత్ దీపాల ఏర్పాటుకు కరెంట్ స్తంభాలు లేక చీకటిలోనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్న విషయాన్ని గుర్తించిన రావన్నపాలెం గ్రామపంచాయతీ పాలకవర్గం, వెంటనే గ్రామపంచాయతీ పాలకవర్గం సుమారు 19 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి వీధి దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, రామన్నపాలెం గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని అభినందించారు. ఇలాంటి పాలకవర్గం ఉండటం వలన గ్రామాభివృద్ధి కి లోటు ఉండదని, ఇలాంటి నాయకులు ఎప్పటికీ ప్రజా ప్రతినిధులుగా ఉండాలని గ్రామ ప్రజలు కోరారు. అదేవిధంగా గ్రామంలోని సమస్యల్ని త్వరతగతిన పూర్తి చేస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయ్యేటట్లు, చేస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్, జె కృష్ణ కుమారి,ఉపసర్పంచ్ పుచ్చకాయల శంకర్ రెడ్డి, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చండూరులో మోడల్ బస్సు షెల్టర్‌కు శంకుస్థాపన

- ప్రయాణికుల సౌకర్యార్థం సొంత నిధులతో నిర్మాణం
- శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

**చండూరు, ఆగస్టు17(వుదయం):**



పట్టణ కేంద్రంలో ప్రయాణికుల ఇబ్బందులను తొలగించి, అన్ని రకాల వసతులతో ఆధునిక బస్సు షెల్టర్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని బీఆర్ఎస్ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. చండూరు పట్టణంలో నూతనంగా నిర్మించనున్న బస్సు షెల్టర్ నిర్మాణ పనులకు ఆయన సోమవారం ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేసి, శంకుస్థాపన చేశారు.ఈ బస్సు షెల్టర్‌ను బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తేలుకుంట్ల రాజకుమారి–చంద్రశేఖర్ దంపతులు తమ తల్లిదండ్రులు సరోజనమ్మ–సత్యనారాయణ జ్ఞాపకార్థం సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్నారు.

ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో బీఆర్ఎస్ నాయకులు ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. "అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి పార్టీ శ్రేణులు నిరంతరం అండగా నిలుస్తాయి" అని స్పష్టం చేశారు. ప్రయాణికులు ఎండ, వానల నుంచి రక్షణ పొందేలా అన్ని వసతులతో బస్సు షెల్టర్‌ను నిర్మించడానికి ముందుకు రావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ్

**అశ్వారావుపేట ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి)**




అశ్వరావుపేట లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముగింపు సందర్భంగా అశ్వారావుపేట సిబ్బంది మరియు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కలిసి పరిసర ప్రాంతాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పరిశుభ్రత, పారిశుధ్యం మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డా హేమంత కుమార్ గారు, డా రాములు, డా జెమీమా, డా రమేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా కేంద్రంలో'జై శ్రీరామ్ ఈవీ మోటర్స్' ప్రారంభం

**షోరూమ్ ప్రొప్రైటర్ బైరెడ్డి రామిరెడ్డి**

**నల్లగొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 17**



నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డు వైపు చైతన్యపురి కాలనీలో 'జై శ్రీరామ్ ఈవీ మోటర్స్' నూతనంగా ప్రారంభమైంది. స్త్రీ సూర్య హాస్పిటల్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ షోరూమ్‌ను నిర్వాహకులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్ ప్రొప్రైటర్ బైరెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన వ్యయాన్ని తగ్గించుకునే అవకాశం ఉండటంతో ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. నాణ్యమైన ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగదారులకు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. షోరూమ్‌లో ఓలో, పోల్, జెడ్ఎల్, డిల్ తదితర ఈవీ మోడళ్లను వినియోగదారుల కోసం అందుబాటులో ఉంచినట్లు బైరెడ్డి రామిరెడ్డి వెల్లడించారు. నల్లగొండ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి కుక్కడం సైదిరెడ్డి, నక్క రాజు యాదవ్, ఎర్రబెల్లి మధుసూదన్ రెడ్డి, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి జితేందర్ రెడ్డితో పాటు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## చిన్నారికి 'జస్వికశ్రీ' అని నామకరణం చేసిన కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ఖమ్మం వుదయం బ్యూరో ఆగస్టు 17**

జిల్లా కేంద్రానికి చెందిన కాంపాటి రాకేష్, మాధవి దంపతులకు 2026 మే 9న ఆడబిడ్డ జన్మించింది. జన్మించిన 12 రోజుల అనంతరం చిన్నారి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులకు తెలిసింది. చిన్నారి వైద్య చికిత్సకు పెద్ద మొత్తంలో ఖర్చు అవసరం కావడంతో ఆ కుటుంబం ఆందోళనకు గురైంది. ఈ విషయాన్ని ఖమ్మం నగరపాలక సంస్థలో శానిటేషన్ విధులు నిర్వహిస్తున్న చిన్నారి నానమ్మ నరసమ్మ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య దృష్టికి తీసుకువచ్చారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న కమిషనర్ వెంటనే స్పందించి, హృదయ స్వచ్ఛంద సంస్థతో పాటు ప్రభుత్వ సహకారంతో చిన్నారి గుండె శస్త్రచికిత్సకు అవసరమైన రూ.14 లక్షల ఆర్థిక సహాయం మంజూరయ్యేలా కృషి చేశారు. ఈ సహాయంతో జూలై 28న చిన్నారికి గుండె శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించగా, ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యంగా కోలుకుంది. దీంతో చిన్నారి తల్లిదండ్రులు తమ కుమార్తెను మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి తీసుకువచ్చి, గ్రీవెన్స్ కార్యక్రమంలో తమకు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారికి మున్సిపల్ కమిషనర్ గారు పేరు పెట్టాలని కుటుంబ సభ్యులు కోరగా, కమిషనర్ అభిషేక్ అగస్త్య సంతోషం వ్యక్తం చేస్తూ చిన్నారికి 'జస్వికశ్రీ' అని నామకరణం చేశారు. చిన్నారి సంపూర్ణ ఆరోగ్యంతో, సంతోషంగా ఎదగాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి సకాలంలో స్పందించి వైద్య సహాయం అందేలా కృషి చేసిన కమిషనర్ కు చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన విగ్రహ ప్రతిష్ఠ కరపత్రాల ఆవిష్కరణ



**సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లు**

**చిలుకూరు ఆగస్టు 17:( వుదయం )**

మండలంలోని నారాయణపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ, పోతురాజు, శిఖర కట్ట మైసమ్మ, కోట మైసమ్మ ఆలయాల్లో వచ్చే నెల 4న విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ మేరకు రామాలయంలో సోమవారం సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు కరపత్రాలను ఆవిష్కరించారు. వచ్చే నెల 2 నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభమై, 4న విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చండూరు'ప్రజావాణి'కి 3 దరఖాస్తులు

**చండూరు,ఆగస్టు17(వుదయం):**

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి 'ప్రజావాణి'కి ప్రజల నుంచి స్పందన లభించింది. మండల ప్రత్యేక అధికారి నాగమేల్లేశం ఆధ్వర్యంలో, నోడల్ అధికారి బి.యాదగిరి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. మొత్తం 3 దరఖాస్తులు వచ్చినట్లు నోడల్ అధికారి తెలిపారు.

రెవెన్యూ శాఖ: 1, నీటిపారుదల శాఖ (ఇరిగేషన్): 1

గృహనిర్మాణ శాఖ: 1,ప్రజావాణిలో బాధితుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను అధికారులు వెంటనే సంబంధిత శాఖల వారీగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి, బాధితులకు రసీదు (అక్నాలెడ్జ్‌మెంట్) అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కు తెలంగాణ ఆడబిడ్డల ఉసురు తగులుతుంది

**మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు**

**అశ్వారావుపేట ,ఆగస్టు 17, (వుదయం ప్రతినిధి)**

అశ్వరావుపేటలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పత్రికా ముఖంగా మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ నిలిపివేసిన కాంగ్రెస్ విరుచుకుపడ్డారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ఆడబిడ్డలు ఆనందంగా జీవించాలని కలలు కని, ప్రాణాలకు తెగించి ఉద్యమించి కేసీఆర్ తెలంగాణ సాధించారని అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎన్ని ఉద్యమాలు చేయాల్సి వచ్చినా వెనుకడుగు వేయకుండా, ఎందరో అమరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో నేడు ప్రజావ్యతిరేక పాలన కొనసాగుతోందని తాటి వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం సాధించుకున్న తెలంగాణలో పేద కుటుంబాలపై భారం పెంచడం, ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచే పథకాలకు ఆటంకాలు కల్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఆడపిల్ల అంటే ఇంటికి భారం కాదని, ఆడబిడ్డ ఇంటికి మహాలక్ష్మి అని భావించిన నాయకుడు కేసీఆర్ అని తాటి పేర్కొన్నారు. ఆడబిడ్డను కన్న తల్లిదండ్రులు ఆమె వివాహ సమయంలో ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే గొప్ప ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.

## నీరు లేక ఎండుతున్న 300 ఎకరాల వరి



**మూసి నీటిని తక్షణమే విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు రైతులు వినతి**

**సూర్యాపేట ఆగస్టు 17: వుదయం ప్రతినిధి**

వరి పొలాలకు మూసి నీటిని తక్షణమే విడుదల చేయాలని కోరుతూ రెండు గ్రామాల రైతులు ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. సూర్యాపేట మండలం తాళ్ల ఖమ్మంపహాడు మరియు పెన్‌పహాడ్ మండలం సింగిరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన రైతులు సోమవారం ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్, ఇరిగేషన్ డి ఈ లను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తమ గ్రామాల పొలాలు 36, 37, 38 మూసి కెనాల్ ఎడమ కాలువ ఆయకట్టు కింద ఉన్నాయని తెలిపారు. సుమారు 300 ఎకరాల్లో వరి నాట్లు వేసినామని, అయితే నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "వ్యవసాయమే మా జీవనాధారం. పంటను కాపాడుకోవడానికి వెంటనే మా పొలాలకు నీటిని విడుదల చేయాలి" అని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఇరిగేషన్ అధికారులు హామీ ఇచ్చారు. వినతి చేసిన రైతులు: తాళ్ల ఖమ్మంపహాడు, సింగిరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన ఎలక సైదులు, బెల్లంకొండ సీతారాములు, బోర సైదులు, పేర్ల మల్లయ్య, పాముల మల్లయ్య, గంట పంగి వెంకన్న, నామ రవి, గుండాల యలమంచయ్య తదితరులు.

## ఉద్దీపనం 3 విజయవంతం చేయాలి

**దమ్మపేట ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి ):**



దమ్మపేట మండలం మొద్దులగూడెం ఎస్టీ కాలనీ ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాల లో ఈరోజు గిరిజన ప్రాథమిక పాఠశాల ల బలవపేతం కోసం ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పాఠశాలలో మెరుగైన విద్య కోసం గత మూడు సంవత్సరాల నుంచి ఉద్దీపకం మీద ఐటిడిఏ స్థాయిలో కీ ఉపాధ్యాయులందరికీ శిక్షణ నుంచి విద్యార్థులకు ఆంగ్ల బోధనలో తెలుగు ఆంగ్లం గణితం సబ్జెక్టులపై శిక్షణ ఇచ్చి ఆ కార్యక్రమంలో విజయవంతం చేయడం కోసం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరళమైన విద్యను అందించడం కోసం ఈ యొక్క ఉద్దీపన 3కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావించి ఒక పండుగ వాతావరణం లో విద్యార్థుల తల్లిదండ్రులందరి దరి సమక్షంలో ఉద్దీపకం విద్యా బోధనవల్ల విద్యార్థులకు మెరుగైన బోధన కోసం తీసుకోవలసిన చర్యలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది ఉద్దీపకం అనేది విద్యార్థుల విద్యార్థుల మేధో సంపత్తిని వెలికితీయటానికి ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి , విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బేతం రుక్మని, ఉప సర్పంచ్ సరస్వతి గ్రామస్తులు దొడ్డా రామారావు , శ్రీను,కురం రాజా , రాజిని చెన్నారావు,మట్టా రవివర్మ,పేరెంట్స్ పూచి మౌనిక, మొగిలి జ్యోతి పాల్గొని విజయవంతం చేశారు

## మైనర్ బాలిక వివాహంపై విచారణకు ఫిర్యాదు

**మునగాల, ఆగస్టు 17 (వుదయం):**




మునగాల మండలం విజయరాఘవపురం గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికకు వివాహం జరిగిందంటూ ప్రజావాణిలో, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు అందడంతో అధికారులు విచారణ చేపట్టారు. మునగాల మండల కేంద్రానికి చెందిన తన్నీరు నారాయణ కుమారుడు వేణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బాలికకు వివాహం జరిగిందా? లేదా? అనే అంశంపై సమగ్ర విచారణ జరపాలని నిర్ణయించారు. ఈ మేరకు సోమవారం మునగాల పోలీస్ స్టేషన్‌లో అంగన్వాడీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ కోట సూర్యకళ ఎస్సై సంజీవరెడ్డికి ఫిర్యాదు అందజేశారు. బాలిక వయస్సు, వివాహం జరిగినట్లు వచ్చిన ఫిర్యాదులోని వాస్తవాలు, సంబంధిత పరిస్థితులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా కోట సూర్యకళ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిర్యాదుపై విచారణ చేపట్టేందుకు పోలీసులకు దరఖాస్తు అందజేసినట్లు తెలిపారు. బాల్య వివాహాల నివారణకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆమె వెంట చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మీరా, ఐడీపీఎస్ హెల్ప్‌లైన్ సిబ్బంది విద్యాసాగర్, వంశీ తదితరులు పాల్గొన్నారు. దరఖాస్తును స్వీకరించిన ఎస్సై సంజీవరెడ్డి మాట్లాడుతూ, ఫిర్యాదుపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించి సంబంధిత అధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.

# కాంట్రాక్ట్ మెడికల్ ఆఫీసర్ పోస్టులకు ప్రొవిజనల్ మెరిట్ జాబితా విడుదల

**అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 20లోగా సమర్పించాలి**

**గద్వాల, ఆగస్టు 17 (వుదయం కరస్పాండెంట్)**



జోగులాంబ గద్వాల జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) కార్యక్రమం కింద భర్తీ చేయనున్న కాంట్రాక్ట్ మెడికల్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ జాబితాను విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సంధ్యా కిరణ్మయి సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు.ప్రొవిజనల్ మెరిట్ జాబితాను ఆగస్టు 17, 2026న విడుదల చేసి, అభ్యర్థుల పరిశీలన కోసం జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అలాగే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ నోటీస్ బోర్డుపై కూడా జాబితాను ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. ప్రొవిజనల్ మెరిట్ జాబితాపై అభ్యర్థులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 18 నుంచి ఆగస్టు 20, 2026 సాయంత్రం 5 గంటలలోపు లిఖితపూర్వకంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సంధ్యా కిరణ్మయి సూచించారు. అభ్యర్థులు నిర్ణీత గడువులోగా తమ అభ్యంతరాలను ఐడీఓసీలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం లో సమర్పించాలని అధికారులు తెలిపారు.

# యువతను దేశాభివృద్ధిలో భాగస్వాములను చేయాలి

- **మేరా యువ భారత్ పోర్టల్‌లో యువత నమోదు చేసుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల, ఆగస్టు 17 (వుదయం బ్యూరో)**




యువతకు ప్రభుత్వ పథకాలు, విద్య, ఉపాధి, ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ, వారిని బాధ్యతాయుతమైన మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో మై భారత్ ప్రతినిధుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయడంతో పాటు వారిలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో యువజన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీరాజ్, పరిశ్రమలు తదితర శాఖలు యువజన శాఖతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. యువతలో ఆరోగ్యం, విద్య, ఉపాధి, సామాజిక బాధ్యత, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించేందుకు ఆయా శాఖల అధికారులు తమ సూచనలు, సహకారం అందించాలని కోరారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. యువతకు సరైన మార్గనిర్దేశం అందించడం ద్వారా భవిష్యత్ తరాలను మరింత బాధ్యతాయుతంగా తీర్చిదిద్దవచ్చన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో యువతను భాగస్వాములను చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.యువతకు అందుబాటులో ఉన్న వివిధ అవకాశాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేందుకు మేరా యువ భారత్ పోర్టల్‌లో ప్రతి యువకుడు, యువతి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీలు, పరిశ్రమల శాఖతో పాటు ఇతర శాఖలు తమ పరిధిలోని యువతకు పోర్టల్‌పై అవగాహన కల్పించి, రిజిస్ట్రేషన్ చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అభివృద్ధి కోసం అన్ని శాఖలు, యువజన సంఘాలు, గ్రామ పంచాయతీలు, యువత సమన్వయంతో పనిచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, మై భారత్ జిల్లా సమన్వయకర్త కోటా నాయక్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా భీమయ్య

**మరికల్ ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి)**



ధన్వాడ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా సోమవారం కొండాపూర్ గ్రామా సర్పంచ్ భీమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షుడిగా ఏమిపల్లి సర్పంచ్ బోయ నాగేష్ ప్రధాన కార్యదర్శి బుడ్డ మరి తాండ సర్పంచ్ అనిత కార్యదర్శిగా నీల నాయక్ ఎన్నికయ్యారు మండల సర్పంచ్ సమావేశం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు అందరికీ భీమన్న కృతజ్ఞతలు తెలిపారు

# సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి




**తెలకపల్లి, ఆగస్టు 17, (వుదయం ప్రతినిధి):**

తెలకపల్లి మండల కేంద్రంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన ఐదుగురు బాధితులు ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదులు అందజేశారు.

గతంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించేవారు. కానీ కాలక్రమేణా ఈ కార్యక్రమం మొక్కుబడిగా మారి, కొంతకాలంగా మరుగున పడిపోయింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తిరిగి ప్రజావాణి కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇకపై ప్రతి సోమవారం మండలంలోని అన్ని శాఖల అధికారులు ప్రజావాణికి హాజరై వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించే దిశగా కృషి చేయాల్సి ఉంటుంది.

సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయకుమార్, ఎంపీడీవో వెంకటయ్య, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి తోపాటు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గౌడ కులస్తుల సమావేశం

**వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి ఆగస్టు 17**

బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు కోరుకున్న విప్లవ వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి నిర్వహించేందుకుగాను కార్యాచరణ రూపొందించే భాగంగా కొండపాక మండల వ్యాప్తంగా ఉన్న గౌడ కులస్తులు వెలికట్ట క్రాస్ రోడ్డు లోసమావేశం నిర్వహించుకున్నారు. కొండపాక మండల గౌడ కులస్తుల సంఘ నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన చింతల సాయిబాబా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో విప్లవ వీరుని జయంతి వేడుకలు, చేపట్టాల్సిన కార్యక్రమాలు లాంటి పలు విషయాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల సమితి రాష్ట్ర కో కన్వీనర్ అంబటి బాలచంద్ర గౌడ్, మండల గౌరవ అధ్యక్షుడు పెద్ద అంకుల్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు కొయ్యడ వెంకటేశం,గౌడ్ ప్రధాన కార్యదర్శి గుండాల వెంకటేశంగౌడ్, సంయుక్త కార్యదర్శి,ప్రధాన కార్యదర్శి సుంకరి రమేష్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు మెరుగు రాములు గౌడ్, నరిగొప్పుల లింగం గౌడ్, వడ్లకొండ మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు**

**నాగర్ కర్నూల్ రూరల్, ఆగస్టు 17, వుదయం ప్రతినిధి:**



సోమవారంశ్రావణ శుద్ధ పంచమి సందర్భంగా నాగర్‌కర్నూల్ పట్టణంలో నాగుల పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు, భక్తులు ఆలయాలకు, నాగదేవత పుట్టల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవతకు పసుపు, కుంకుమ, పూలతో పూజలు చేసి పాలు, పండ్లు తదితర నైవేద్యాలను సమర్పించారు. కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సంతాన సౌభాగ్యం కలగాలని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడంతో భక్తులతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. నాగపంచమి సందర్భంగా నాగదేవతను ఆరాధించడం తెలుగు ప్రాంతాల్లో తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయంగా భావిస్తారు. నాగదేవతను పూజించడం ద్వారా సర్ప దోషాలు తొలగి కుటుంబానికి శుభం కలుగుతుందని భక్తుల విశ్వాసం. పండుగ నేపథ్యంలో ఆలయాల వద్ద భక్తులు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తూ నాగదేవతను దర్శించుకున్నారు.

# ఇంటికో పిచ్చుక గూడు - పర్యావరణానికి ఓ అడుగు

**పిచ్చుకల సంరక్షణకు పక్షిప్రేమికుల పిలుపు**

**నాగర్ కర్నూల్ రూరల్, ఆగస్టు 17, వుదయం ప్రతినిధి:**



ఒకప్పుడు ప్రతి ఇంటి పెరట్లో, మిద్దెలపై కిలకిలరావాలతో సందడి చేసిన పిచ్చుకలు నేడు క్రమంగా కనుమరుగవుతున్నాయి. పట్టణీకరణ, చెట్ల నరికివేత, గూళ్లు ఏర్పాటు చేసుకునే స్థలాలు తగ్గిపోవడం, ఆహారంనీరు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో పిచ్చుకల మనుగడకు ముప్పు ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో పిచ్చుకల సంరక్షణకు ప్రతి ఇంటి వద్ద ప్రత్యేకంగా పిచ్చుక గూళ్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పక్షిప్రేమికులు సూచిస్తున్నారు. ఇంటి బాల్కనీలు, కిటికీల వద్ద లేదా చెట్లకు అనువైన ఎత్తులో చిన్నపాటి చెక్క గూళ్లు ఏర్పాటు చేస్తే పిచ్చుకలకు సురక్షితమైన ఆవాసం లభిస్తుంది. గూళ్ల సమీపంలో ధాన్యపు గింజలు, మంచినీటిని ఉంచడం ద్వారా వాటికి ఆహారం, నీటి సౌకర్యం కల్పించవచ్చు. పిచ్చుకల సంరక్షణతో పర్యావరణ సమతుల్యతకు కూడా మేలు జరుగుతుంది. పిచ్చుకలు వివిధ రకాల చిన్న కీటకాలను ఆహారంగా తీసుకోవడంతో వ్యవసాయానికి, మన పరిసరాల పరిశుభ్రతకు ఉపయోగపడతాయి. అందుకే పిచ్చుకలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పక్షిప్రేమికులు కోరుతున్నారు. ఇంటికో పిచ్చుక గూడు.. పర్యావరణానికి ఓ అడుగు అన్న నినాదంతో ప్రజలు ముందుకు వచ్చి పిచ్చుకల సంరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# సిద్దిపేట శిశు గృహాలోని నలుగురు పిల్లల దత్తత



**కలెక్టర్ కే. హైమావతి**

**సిద్దిపేట, ఆగస్టు 17 (వుదయం బ్యూరో)**

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట శిశు గృహలో ఉన్న నలుగురు పిల్లలను సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కే. హైమావతి చేతుల మీదుగా తెలంగాణ, కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన దంపతులకు అధికారికంగా దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ దత్తత తీసుకున్న తల్లిదండ్రులతో మాట్లాడుతూ... పిల్లలకు మంచి విద్యను అందించి, వారి అభిరుచులకు అనుగుణంగా ఇష్టమైన రంగాలలో ప్రోత్సహించాలని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే పూర్తి బాధ్యత తల్లిదండ్రులదేనని సూచించారు. జిల్లాలో పిల్లలు లేని దంపతులు ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే నిబంధనల ప్రకారం సిద్దిపేటలోని శిశు గృహ లేదా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని, దీనివల్ల భవిష్యత్తులో ఎలాంటి చట్టపరమైన, న్యాయపరమైన చిక్కులు ఉండవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి సీహెచ్. శారద, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కే. రాము, శిశు గృహ నిర్వహకులు రాజు, సామాజిక కార్యకర్త రాజారాం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లన్నసాగర్ కాల్వ పనులు పూర్తి చేసి నాలుగు గ్రామాలకు సాగునీరు అందించాలి

**- పెండింగ్ పనులు పూర్తిచేసి చెరువులకు నీరందించాలి**

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి**



మల్లన్నసాగర్ కాల్వ ద్వారా దుద్దెడ, అంకిరెడ్డిపల్లి, బందారం, దర్గా గ్రామాలకు సాగునీరు అందేలా పెండింగ్‌లో ఉన్న కాల్వ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయా గ్రామాల సర్పంచులు కోరారు. సోమవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా దుద్దెడ సర్పంచ్ మిద్దె శివకుమార్, అంకిరెడ్డిపల్లి సర్పంచ్ గాలి బాలయ్య, బందారం సర్పంచ్ గంగాధర్, దర్గా సర్పంచ్ తేలు విజయ, బంగారం రైతు సొసైటీ డైరెక్టర్ దుర్గారెడ్డి తదితరులు మాట్లాడుతూ.. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయినప్పటికీ కొండపాక మండలంలోని తమ నాలుగు గ్రామాలకు కాల్వ ద్వారా సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మర్పడగ గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెర కాలనీ వరకు కాల్వ పనులు పూర్తయినా, అక్కడి నుంచి తమ గ్రామాలకు నీటిని అందించే పనులు మధ్యలోనే నిలిచిపోయాయని తెలిపారు. మల్లన్నసాగర్ నీటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నప్పటికీ, ప్రాజెక్టు పరిధిలోని తమ గ్రామాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

**కాల్వ పనులు పూర్తిచేయాలి**

నాలుగు గ్రామాల్లోని చెరువులకు నీరు చేరేలా కాల్వ పనులను పూర్తి చేయాలని సర్పంచులు కోరారు. చెరువుల పునరుద్ధరణ, కాలువల మరమ్మతులు చేపట్టి వర్షపు నీటిని నిల్వ చేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మల్లన్నసాగర్ కాల్వ పనులను త్వరితగతిన పూర్తి చేసి చెరువులకు నీరందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామపంచాయతీల తీర్మానాల ద్వారా కూడా ప్రభుత్వానికి తమ సమస్యను తెలియజేసినట్లు సర్పంచులు తెలిపారు. కార్యక్రమంలో దుద్దెడ ఉపసర్పంచ్ పల్లె జానకి, తేలు సుజాత, రాశుల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి

**ఐజ, ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి)**




పేద ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలిచిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు, జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. కేటీఆర్ పిలుపు మేరకు ఐజ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టి, అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. కేసీఆర్ ప్రభుత్వం పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహాలకు అండగా ఉండేందుకు ఈ పథకాలను ప్రారంభించిందని పల్లయ్య తెలిపారు. పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పథకాలను రద్దు చేస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున ఖర్గేపై ఘటనకు నిరసన

**సంగారెడ్డి వుదయం**



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ నాయకులు మల్లికార్జున ఖర్గేపై జార్ఖండ్‌లో జరిగిన ఘటనను నిరసిస్తూ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్, MRPS రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లారం రత్నయ్య, జిల్లా ఇన్‌చార్జి పల్లె కిష్టయ్య, అంబేద్కర్‌వాద పెద్దలు అనంతయ్య తదితరులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు గడిచినా దేశంలో కుల వివక్ష, అణచివేతలు కొనసాగడం ఆందోళనకరమన్నారు. జార్ఖండ్‌లో మల్లికార్జున ఖర్గేపై జరిగిన ఘటన ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. సనాతన ధర్మం, హిందుత్వ భావజాలం పేరుతో దేశంలో విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను అంబేద్కర్‌వాదులు, రాజ్యాంగ పరిరక్షణ వాదులు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కొంటారని హెచ్చరించారు. రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వాన్ని కాపాడేందుకు నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన సంఘాల నాయకులు పెద్ద లక్ష్మయ్య, బంగారు కృష్ణ, మోహన్ రాజ్, శ్రీనివాస్, జార్జ్, ప్రభాకర్, పవన్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ పోస్టాఫీస్ ఆధునీకరణకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

**పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (POPSK)గా సంగారెడ్డి హెడ్ పోస్టాఫీస్ నవీకరణ**

**సంగారెడ్డి వుదయం**



సంగారెడ్డి హెడ్ పోస్టాఫీస్‌ను *పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (POPSK)*గా, అలాగే మోడల్ పోస్ట్ ఆఫీస్‌గా ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అదనంగా ప్రత్యేక పార్సిల్ యూనిట్‌గా కూడా హెడ్ పోస్టాఫీస్‌ను నవీకరించనున్నారు.మెదక్ ఎంపీ రఘునందన్ రావు చేసిన వినతికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెంటనే స్పందించి ఈ అభివృద్ధి కార్యక్రమాలకు చర్యలు తీసుకున్నారని ఎంపీ తెలిపారు. సంగారెడ్డి ప్రజలకు పాస్‌పోర్ట్ సేవలు, పోస్టల్ సేవలు, పార్సిల్ సౌకర్యాలు మరింత అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ ఆధునీకరణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సహకరించిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజావాణికి 8 దరఖాస్తులు

**– రాయపోల్ ఎంపీడీవో శ్రీనివాస్**

**దౌల్తాబాద్, ఆగస్టు 17 (వుదయం):**



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాయపోల్ ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 8 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు సంబంధించి ఒకటి, ఆర్టీసీకి సంబంధించి ఒకటి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖకు సంబంధించి రెండు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనల మేరకు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునేందుకు ప్రజావాణి మంచి వేదిక అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు.కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణమోహన్, ఏవో నరేష్, విద్యుత్ ఏఈఈ శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈఈ విద్యాసాగర్, మిషన్ భగీరథ ఏఈఈ అభినయ్, ఆర్అండ్‌బీ ఏఈఈ రాజేశ్వరి, ఇరిగేషన్ ఏఈఈ జ్యోతిర్మయి, వైద్యాధికారి డాక్టర్ మహారాజ్, బీసీ సంక్షేమ అధికారి గీతాంజలి, ఏపీఎం యాదగిరి, వెటర్నరీ డాక్టర్ సయ్యద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షబానా, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ యాదగిరి, జీపీఓ కరుణాకర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 10 ఫిర్యాదులు స్వీకరణ

**సత్వర పరిష్కారానికి ఆదేశాలు: అదనపు ఎస్పీ కె. శంకర్**

**గద్వాల, ఆగస్టు 17 (వుదయం కరస్పాండెంట్)**




జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 10 ఫిర్యాదులు స్వీకరించినట్లు జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్ తెలిపారు. ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి ఫిర్యాదులను స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చట్టప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కార స్థితిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి నిరంతరం సమీక్షించాలని ఆదేశించారు. సోమవారం స్వీకరించిన 10 ఫిర్యాదుల్లో గొడవలకు సంబంధించి 2, భూ వివాదాలకు సంబంధించి 4, ఇతర అంశాలకు సంబంధించి 4 ఫిర్యాదులు ఉన్నట్లు తెలిపారు.

# మహా ధర్నా విజయవంతం చేయాలి



**- హలో మాల ఛలో దుబ్బాక**

**- రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్.**

**దౌల్తాబాద్ ఆగస్టు 17 (వుదయం):**

మాలల రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేస్తూ 'హలో మాల ఛలో దుబ్బాక' మాలల మహా ధర్నా విజయవంతం చేయాలని జాతీయ మాలమహానాడు పొలిట్ బ్యూరో ఛైర్మెన్ ర్యాకం శ్రీరాములు, మాల కోఆర్డినేషన్ ఫోరం రాష్ట్ర నాయకులు పి. శంకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించకుండా ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో మాలలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, అవకాశాలు దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. "హలో మాల.. ఛలో దుబ్బాక" నినాదంతో నిర్వహించనున్న ఈ మాలల మహా ధర్నాకు దుబ్బాక నియోజకవర్గ మాలలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దుబ్బాకలో తెలంగాణ తల్లి విగ్రహ చౌరస్తా వద్ద ఈ నెల 23 వ తేదీ ఆదివారం 10:00 గంటలకు మహా ధర్నా ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుట్ట రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ కాల్వ నరేష్, నాయకులు కాల్వ లింగం, సొక్కం స్వామి, లింగం, బాలకృష్ణ, భానుప్రసాద్, చాణక్య,అనసూయ, యశోద, ఆస బక్కులు, బావాజీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘం సభ్యుడి కుటుంబానికి ఆర్థిక భరోసా

**అనారోగ్యంతో మృతి చెందిన సభ్యుడి భార్యకు రూ.80 వేలు**

**-అభయ నిధి, ఇన్సూరెన్స్ క్లెయిమ్ కింద మంజూరు**

**వుదయం, నంగునూరు**



పొదుపు సంఘాల్లో సభ్యత్వం పొందిన కుటుంబాలకు ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా సంఘాలు పని చేస్తున్నాయని పురుషుల పొదుపు సంఘాల సమితి అధ్యక్షుడు కడారి తిరుపతి రెడ్డి అన్నారు.సభ్యుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అభయనిధి, ఇన్సూరెన్స్ పథకాలు మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. సంఘం నిబంధనల ప్రకారం ఆయన నామినీగా ఉన్న భార్య రాగీరు రాజేశ్వరికి మొత్తం రూ.80,000 క్లెయిమ్ మొత్తాన్ని అందజేశారు.ఇందులో అభయ నిధి కింద రూ.10,000లు, ఇన్సూరెన్స్ కింద రూ.70,000లు కలిపి మొత్తం రూ.80,000ను మృతుడి భార్యకు అందించారు.ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి కొంత మేరకు భరోసా ఇస్తుందని సంఘం ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా కడారి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పురుషుల పొదుపు సంఘాల ద్వారా సభ్యుల్లో పొదుపు అలవాటును పెంపొందిస్తున్నామని చెప్పారు.క్లెయిమ్ మొత్తాన్ని అందుకున్న రాగీరు రాజేశ్వరి సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుడి మృతితో కుటుంబానికి ఏర్పడిన ఆర్థిక లోటును కొంత మేర పూడ్చేందుకు రూ.80 వేల ఆర్థిక సహాయం అందించడం ద్వారా నంగునూరు పురుషుల పొదుపు సంఘం సభ్యుల కుటుంబాలకు తమ వంతు భరోసాను చాటింది. ఈ కార్యక్రమంలో పలువురు సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# పదో వార్డు సభ్యుడు పంపరి నగేష్‌కు జన్మదిన వేడుకలు

**మెదక్ జిల్లా వుదయం**



నిజాంపేటమండల కేంద్రానికి చెందిన పదో వార్డు సభ్యుడు పంపరి నగేష్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నగేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చిన్న వయసులోనే వార్డు సభ్యుడిగా గెలుపొందిన నగేష్ గ్రామ అభివృద్ధికి మరిన్ని సేవలు అందించాలని, రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగరాజు, యూత్ అధ్యక్షుడు మావూరం రాజు, కల్వకుంట సర్పంచ్ కొండల్ రెడ్డి, లచ్చపేట రాములు గౌడ్, బన్నీ గౌడ్, మావూరం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు పాలిటిక్స్ తెస్తావా?.. ముందు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయి

**కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల సవాల్**

**చండూరు,ఆగస్టు17(వుదయం):**



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి తెలంగాణ, మునుగోడు ప్రజలపై నిజంగానే ప్రేమ ఉంటే ధర్నాలు, సమ్మెల్లో కూర్చోవాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మంత్రి కావాలని ఆరాటపడటం తప్ప, నియోజకవర్గంలో పనులు చేయడం ఆయనకు చేతకావడం లేదని ఘాటుగా విమర్శించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం చండూరులో నిర్వహించిన భారీ ధర్నా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. "నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే చండూరును మున్సిపాలిటీ, రెవెన్యూ డివిజన్‌గా మార్చా. చౌటుప్పల్‌ను కూడా మున్సిపాలిటీ చేసి రెవెన్యూ డివిజన్ హోదా తెచ్చా. కానీ రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు'' అని ధ్వజమెత్తారు. 'తమిళనాడు రాజకీయాలు ఇక్కడ తీసుకొస్తా'నని ఉచిత సలహాలు ఇస్తున్న రాజగోపాల్‌రెడ్డికి కౌంటర్ ఇస్తూ.. "అరేయ్ భాయ్! నువ్వు తమిళనాడు రాజకీయాలు తీసుకు రావాలంటే ముందు నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయి'' అని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో 'పొంకనాల పోతిరెడ్డి' అంటే ఎవరిని అడిగినా రాజగోపాల్‌రెడ్డేనని చెప్తారని ఎద్దేవా చేశారు. ఆయన ఒరిజినల్ కాంగ్రెస్ నాయకుడినని చెప్పుకోవడంపై మండిపడుతూ, ఒకసారి పార్టీ మారిన ఆయన ఒరిజినల్ ఎలా అవుతారని ప్రశ్నించారు. ప్రాంతానికి జీవనది అయిన డిండి జలాల సాధనపై పోరాడటం రాజగోపాల్‌రెడ్డికి చేతకావడం లేదని విమర్శించారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రతి మండలానికి, మున్సిపాలిటీకి ఒక 'షాడో ఎమ్మెల్యే'ను తయారు చేశారని కూసుకుంట్ల ఆరోపించారు. "రాబోయే రోజుల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ టికెట్లు ఇస్తామని నమ్మబలికి వారిని కార్లలో తిప్పుకుంటున్నారు. ఈ షాడో ఎమ్మెల్యేల ద్వారా నియోజకవర్గంలోని ఆస్పత్రులు, కంపెనీలు, కాంట్రాక్టర్ల నుంచి భారీగా వసూళ్లకు పాల్పడుతూ ఆ సొమ్మును ఎమ్మెల్యేకు చేరవేస్తున్నారు'' అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంకా రెండేళ్లు మాత్రమే ఈ పదవిలో ఉంటారని, ఆ తర్వాత వచ్చేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

**కల్యాణలక్ష్మిని నిలిపివేసే కుట్రలను తిప్పికొడతాం:**

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కొండంత అండగా నిలిచిన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలను నిలిపివేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, వీటిని సమర్థవంతంగా అమలు చేసే వరకు పోరాడతామని ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. పథకాలను కాపాడుకునేందుకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని హామీ ఇచ్చారు.

ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, చండూరు పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, కొండేటి మధు, సమా సుజాత యాదవరెడ్డి, మాజీ ఎంపీటీసీ తోకల వెంకన్న, మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్, మాజీ ఎంపీపీ పల్లె కళ్యాణి, బొడ్డు సతీష్, వెంకన్న, దశరథ, ఇరిగి రామకృష్ణ, రామన్న, సంతోష్ గుప్తలతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, బీఆర్ఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని కొనసాగించాల్సిందే

- తులం బంగారం ఇవ్వాల్సిందే
- మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

**అశ్వారావుపేట , ఆగస్టు 17, (వుదయం ప్రతినిధి)**




అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు నాయకులతో కలిసి కేటీఆర్ ఆదేశాల మేరకు నిరసన చేపట్టారు.డిమాండ్లతో కూడిన మెమొరాండంని తహశీల్దార్ గారికి అందజేశారు. ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన వెంటేనే పేద కుటుంబాల్లో ఆడబిడ్డ వివాహం ఎంతటి ఆర్థిక భారమో గుర్తించిన గౌ.కెసిఆర్ గారు 2014 అక్టోబర్ 02న కళ్యాణ లక్ష్మీ – షాది ముబారక్ పథకాన్ని ప్రారంభించారని.ప్రారంభంలో 51వేలుగా ఉన్న ఆర్థిక సహాయం తర్వాత 1,00,116కు పెంచారని.ప్రభుత్వమే ఒక కుటుంబ సభ్యుడిగా భాగస్వామిగా నిలబడిందని.సుమారు 13లక్షల మంది ఆడబిడ్డలకు కెసిఆర్ గారు మేనమామలా సహాయాన్ని అందించారని.ఆడబిడ్డలకు గొప్ప వరంగా ఈ పథకం నిలిచిందని.ఈ పథకానికి జాతీయ స్థాయిలో ప్రశంసలు సైతం లభించిందని.2023 ఎన్నికల సమయంలో కెసిఆర్ గారు కేవలం లక్ష మాత్రమే ఇస్తున్నారు నేను గెలిచిన రోజు నుంచి లక్షతో పాటి తులం బంగారం కూడా ఇస్తానని ఆడబిడ్డలను నమ్మబలికి నేడు అధికారంలోకి వచ్చాక హామీని అమలు చేయకపోగా..ఇప్పటికే అమలులో ఉన్న పథకాన్ని ప్రశ్నార్థకంగా మార్చేసిందని.ఆడబిడ్డలు సైతం తులం బంగారం గురించి స్థానిక కాంగ్రెస్ శాసనసభ్యులను ప్రశ్నిస్తున్న విషయం తెలుసే కావాలని ఈ పథకాన్ని ఎత్తివేయటానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.కెసిఆర్ గారి ప్రభుత్వంలో 30రోజుల్లో ఆర్థిక సహాయం అందితే నీటి ఈ రేవంత్ ప్రభుత్వంలో పెళ్ళి పిల్లలు పుట్టినా ఆర్థిక సహాయం అందడం లేదని.కార్యాలయాల చుట్టూ తిరగలేక ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని గుర్తుచేశారు.హైకోర్టులో గడువు లభించినప్పటికీ కౌంటర్ ఎందుకు వెయ్యలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి,మంత్రులు లేదా ప్రభుత్వ కీలక కేసుల్లో ప్రైవేట్ న్యాయవాదుల సేవలు తీసుకునే ప్రభుత్వం పేద ఆడబిడ్డల హక్కులకు సంబంధించిన పథకం విషయంలో ఎందుకు సరిగ్గా స్పందించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.కావాలనే ఆలస్యం చేసి పథకాన్ని నిలిపివేయాలనే ఆలోచనను మానుకోవాలని.పెండింగ్ లో ఉన్న అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఆలస్యం లేకుండా ఆర్థిక సహాయం విడుదల చెయ్యడంతో పాటు.హైకోర్టు కేసులో ప్రభుత్వం తీసుకున్న చర్యలపై స్పష్టత ఇవ్వాలని.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తులం బంగారం హామీని ఎప్పుడు,ఎలా అమలు చేస్తుందో స్పష్టమైన ప్రకటన చెయ్యాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ZPTC జూపల్లి రమణారావు,మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి,యుఎస్ ప్రకాశ్ రావు,సంక ప్రసాద్,సర్పంచ్ నాగమణి,మాజీ సర్పంచ్ నారం రాజ్ శేఖర్,దుర్గయ్య,కలపాల బాబురావు,ఆరేపల్లి రాంబాబు,వెలేటి పార్వతి, శెట్టిపల్లి రఘురాం,శ్రీదేవి,కృష్ణ,చందా లక్ష్మీ నర్సయ్య,నరసింహం,కుమార స్వామి, చిన్నంశెట్టి రాంబాబు,అలా రాంబాబు,సాయిల వెంకటేశ్వరరావు,ఆసిఫ్, రెహ్మాన్,చిప్పనపల్లి శ్రీను,దుర్గయ్య,కుప్పల కృష్ణ,వెంకటేశ్వరరావు, రవి,వెంకటేష్,తల్లాడ వెంకటేశ్వరరావు,రాంబాబు,కూరపాటి నరేష్,రమేష్, ధర్మ,వెంకన్న, డాక్టర్ వెంకటేశ్వరరావు,ముక్కయ్య,బన్ను,ప్రదీప్ తదితరులు ఉన్నారు.

# వంద పడకల హాస్పిటల్ లో సౌకర్యాలు కల్పించాలి

- సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు

**మధిర, ఆగస్టు 17, వుదయం ప్రతినిధి:**






భారత కమ్యూనిస్టు మార్క్ లిస్ట్ పార్టీ సిపిఎం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మధిర వంద పడకల హాస్పిటల్ ను సందర్శించడం జరిగింది. వంద పడకల హాస్పిటల్ లో సిపిఎం పార్టీ బృందానికి పేషెంట్లు అనేక సమస్యలను వివరించడంతో పాటు ప్రత్యేకంగా కొన్నిటిని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు పాటు బృందం పరిశీలించి, మరికొన్ని విషయాలను హాస్పటల్ సూపర్నెంట్ రవిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ,మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ మధిరలో వంద పడకల హాస్పటల్ పై డిప్యూటీ సీఎం మల్లీ భట్టి విక్రమార్కు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని, ఈ హాస్పిటల్ పేరుకు మాత్రమే వంద పడకల హాస్పిటల్ అని ఈ హాస్పిటల్ లో కనీసం ఇరవై పడకల హాస్పిటల్ లో ఉన్న సౌకర్యాలు కూడా లేవని,యాభై రెండు మంది డాక్టర్స్ ఇక్కడ పని చేయవలసి ఉండగా కేవలం పన్నెండు మంది మాత్రమే పనిచేస్తున్నారని, ముప్పై రెండు మంది స్టాఫ్ నర్స్ ఉండవలసిన ఉండగా పదిహేను మంది మాత్రమే పనిచేస్తున్నారని, డెంటల్ డాక్టర్ ఉన్నా కానీ ఆ డాక్టర్ కి కావలసిన పరికరాలు కానీ పే సెంటర్ ను పరిశీలించడానికి కనీసం చేయరు కూడా లేదని ఇట్లాంటి పరిస్థితుల్లో వంద పడకల ఆసుపత్రి ఉన్నదన్నారు. ఈ హాస్పిటల్ నిర్మాణానికి మొత్తం ముప్పైనాలుగు కోట్లు వెచ్చించగా వాటిలో ముప్పై కోట్లు బిల్డింగ్ నిర్మాణానికి నాలుగు కోట్లు హాస్పటల్లో ఉన్న ఎక్విప్మెంట్ కోసం వినియోగించవలసి ఉండగా వాటిని నేటికీ పూర్తిస్థాయిలో కొనుగోలు చేయలేదు. వంద పడకల హాస్పిటల్ ని డిప్యూటీ సీఎం సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడని ఇప్పటికైనా అక్కడ కావలసిన కనీస అవసరాలను ఏర్పాటు చేయాలని గతంలో వంద పడకల ఆసుపత్రిలో ప్రారంభించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలను నిర్వహించిన ఫలితంగానే దానిని ప్రారంభించారని, ప్రారంభించిన కానీ దానిలో కనీస సౌకర్యాలు నేర్పరచటంలో ఈ ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఇప్పటికైనా వంద పడకల హాస్పిటల్ లో ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాలను కల్పించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పట్టణ కార్యదర్శి పడకంటి మురళి మండల కార్యదర్శి మందా సైదులు, మల్లారం సర్పంచ్ మందర ఉపేంద్ర, నాయకులు అనుముల భాస్కరరావు పెట్టి వెంకటరావు తేలపోలు రాధాకృష్ణ, కోట్ల శంకర్రావు కిషోర్ ధనలక్ష్మి వద్దండు పట్టణ మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీ ప్రజల సమస్య తీర్చిన రామన్నపాలెం

**గ్రామపంచాయతీ పాలకవర్గం**

**సత్తుపల్లి ఆగస్టు 17 ( వుదయం ప్రతినిధి)**




వేంసూరు మండల పరిధిలోని రామన్నపాలెం నుండి ఎస్సీ కాలనీకు వెళ్లే రహదారిలో విద్యుత్ దీపాల ఏర్పాటుకు కరెంట్ స్తంభాలు లేక చీకటిలోనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్న విషయాన్ని గుర్తించిన రావన్నపాలెం గ్రామపంచాయతీ పాలకవర్గం, వెంటనే గ్రామపంచాయతీ పాలకవర్గం సుమారు 19 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి వీధి దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, రామన్నపాలెం గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని అభినందించారు. ఇలాంటి పాలకవర్గం ఉండటం వలన గ్రామాభివృద్ధి కి లోటు ఉండదని, ఇలాంటి నాయకులు ఎప్పటికీ ప్రజా ప్రతినిధులుగా ఉండాలని గ్రామ ప్రజలు కోరారు. అదేవిధంగా గ్రామంలోని సమస్యల్ని త్వరతగతిన పూర్తి చేస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయ్యేటట్లు, చేస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్, జె కృష్ణ కుమారి,ఉపసర్పంచ్ పుచ్చకాయల శంకర్ రెడ్డి, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన విగ్రహ ప్రతిష్ఠ కరపత్రాల ఆవిష్కరణ



**సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లు**

**చిలుకూరు ఆగస్టు 17:( వుదయం )**

మండలంలోని నారాయణపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ, పోతురాజు, శిఖర కట్ట మైసమ్మ, కోట మైసమ్మ ఆలయాల్లో వచ్చే నెల 4న విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ మేరకు రామాలయంలో సోమవారం సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు కరపత్రాలను ఆవిష్కరించారు. వచ్చే నెల 2 నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభమై, 4న విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో మోడల్ బస్సు షెల్టర్‌కు శంకుస్థాపన

- ప్రయాణికుల సౌకర్యార్థం సొంత నిధులతో నిర్మాణం
- శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

**చండూరు, ఆగస్టు17(వుదయం):**



పట్టణ కేంద్రంలో ప్రయాణికుల ఇబ్బందులను తొలగించి, అన్ని రకాల వసతులతో ఆధునిక బస్సు షెల్టర్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని బీఆర్ఎస్ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. చండూరు పట్టణంలో నూతనంగా నిర్మించనున్న బస్సు షెల్టర్ నిర్మాణ పనులకు ఆయన సోమవారం ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేసి, శంకుస్థాపన చేశారు.ఈ బస్సు షెల్టర్‌ను బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తేలుకుంట్ల రాజకుమారి–చంద్రశేఖర్ దంపతులు తమ తల్లిదండ్రులు సరోజనమ్మ–సత్యనారాయణ జ్ఞాపకార్థం సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్నారు.

ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో బీఆర్ఎస్ నాయకులు ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. "అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి పార్టీ శ్రేణులు నిరంతరం అండగా నిలుస్తాయి" అని స్పష్టం చేశారు. ప్రయాణికులు ఎండ, వానల నుంచి రక్షణ పొందేలా అన్ని వసతులతో బస్సు షెల్టర్‌ను నిర్మించడానికి ముందుకు రావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ్

**అశ్వారావుపేట ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి)**




అశ్వరావుపేట లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముగింపు సందర్భంగా అశ్వారావుపేట సిబ్బంది మరియు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కలిసి పరిసర ప్రాంతాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పరిశుభ్రత, పారిశుధ్యం మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డా హేమంత కుమార్ గారు, డా రాములు, డా జెమీమా, డా రమేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నీరు లేక ఎండుతున్న 300 ఎకరాల వరి



**మూసి నీటిని తక్షణమే విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు రైతులు వినతి**

**సూర్యాపేట ఆగస్టు 17: వుదయం ప్రతినిధి**

వరి పొలాలకు మూసి నీటిని తక్షణమే విడుదల చేయాలని కోరుతూ రెండు గ్రామాల రైతులు ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. సూర్యాపేట మండలం తాళ్ల ఖమ్మంపహాడు మరియు పెన్‌పహాడ్ మండలం సింగిరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన రైతులు సోమవారం ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్, ఇరిగేషన్ డి ఈ లను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తమ గ్రామాల పొలాలు 36, 37, 38 మూసి కెనాల్ ఎడమ కాలువ ఆయకట్టు కింద ఉన్నాయని తెలిపారు. సుమారు 300 ఎకరాల్లో వరి నాట్లు వేసినామని, అయితే నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "వ్యవసాయమే మా జీవనాధారం. పంటను కాపాడుకోవడానికి వెంటనే మా పొలాలకు నీటిని విడుదల చేయాలి" అని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఇరిగేషన్ అధికారులు హామీ ఇచ్చారు. వినతి చేసిన రైతులు: తాళ్ల ఖమ్మంపహాడు, సింగిరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన ఎలక సైదులు, బెల్లంకొండ సీతారాములు, బోర సైదులు, పేర్ల మల్లయ్య, పాముల మల్లయ్య, గంట పంగి వెంకన్న, నామ రవి, గుండాల యలమంచయ్య తదితరులు.

# నల్లగొండ జిల్లా కేంద్రంలో 'జై శ్రీరామ్ ఈవీ మోటర్స్' ప్రారంభం

**షోరూమ్ ప్రొప్రైటర్ బైరెడ్డి రామిరెడ్డి**

**నల్లగొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 17**



నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డు వైపు చైతన్యపురి కాలనీలో 'జై శ్రీరామ్ ఈవీ మోటర్స్' నూతనంగా ప్రారంభమైంది. స్త్రీ సూర్య హాస్పిటల్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ షోరూమ్‌ను నిర్వాహకులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్ ప్రొప్రైటర్ బైరెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన వ్యయాన్ని తగ్గించుకునే అవకాశం ఉండటంతో ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. నాణ్యమైన ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగదారులకు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. షోరూమ్‌లో ఓలో, పోల్, జెడ్ఎల్, డిల్ తదితర ఈవీ మోడళ్లను వినియోగదారుల కోసం అందుబాటులో ఉంచినట్లు బైరెడ్డి రామిరెడ్డి వెల్లడించారు. నల్లగొండ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి కుక్కడం సైదిరెడ్డి, నక్క రాజు యాదవ్, ఎర్రబెల్లి మధుసూదన్ రెడ్డి, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి జితేందర్ రెడ్డితో పాటు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్దీపనం 3 విజయవంతం చేయాలి

**దమ్మపేట ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి ):**



దమ్మపేట మండలం మొద్దులగూడెం ఎస్టీ కాలనీ ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాల లో ఈరోజు గిరిజన ప్రాథమిక పాఠశాల ల బలవపేతం కోసం ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పాఠశాలలో మెరుగైన విద్య కోసం గత మూడు సంవత్సరాల నుంచి ఉద్దీపకం మీద ఐటిడిఏ స్థాయిలో కీ ఉపాధ్యాయులం దరికీ శిక్షణ నుంచి విద్యార్థులకు ఆంగ్ల బోధనలో తెలుగు ఆంగ్లం గణితం సబ్జెక్టులపై శిక్షణ ఇచ్చి ఆ కార్యక్రమంలో విజయవంతం చేయడం కోసం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరళమైన విద్యను అందించడం కోసం ఈ యొక్క ఉద్దీపన 3కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావించి ఒక పండుగ వాతావరణం లో విద్యార్థుల తల్లిదండ్రులందరి దరి సమక్షంలో ఉద్దీపకం విద్యా బోధనవల్ల విద్యార్థులకు మెరుగైన బోధన కోసం తీసుకోవలసిన చర్యలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది ఉద్దీపకం అనేది విద్యార్థుల విద్యార్థుల మేధో సంపత్తిని వెలికితీయటానికి ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి , విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బేతం రుక్మని, ఉప సర్పంచ్ సరస్వతి గ్రామస్తులు దొడ్డా రామారావు , శ్రీను,కురం రాజా , రాజిని చెన్నారావు,మట్టా రవివర్మ,పేరెంట్స్ పూచి మౌనిక, మొగిలి జ్యోతి పాల్గొని విజయవంతం చేశారు

# చిన్నారికి 'జస్వికశ్రీ' అని నామకరణం చేసిన కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ఖమ్మం వుదయం బ్యూరో ఆగస్టు 17**

జిల్లా కేంద్రానికి చెందిన కాంపాటి రాకేష్, మాధవి దంపతులకు 2026 మే 9న ఆడబిడ్డ జన్మించింది. జన్మించిన 12 రోజుల అనంతరం చిన్నారి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులకు తెలిసింది. చిన్నారి వైద్య చికిత్సకు పెద్ద మొత్తంలో ఖర్చు అవసరం కావడంతో ఆ కుటుంబం ఆందోళనకు గురైంది. ఈ విషయాన్ని ఖమ్మం నగరపాలక సంస్థలో శానిటేషన్ విధులు నిర్వహిస్తున్న చిన్నారి నానమ్మ నరసమ్మ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య దృష్టికి తీసుకువచ్చారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న కమిషనర్ వెంటనే స్పందించి, హృదయ స్వచ్ఛంద సంస్థతో పాటు ప్రభుత్వ సహకారంతో చిన్నారి గుండె శస్త్రచికిత్సకు అవసరమైన రూ.14 లక్షల ఆరిక సహాయం మంజూరయ్యేలా కృషి చేశారు. ఈ సహాయంతో జూలై 28న చిన్నారికి గుండె శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించగా, ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యంగా కోలుకుంది. దీంతో చిన్నారి తల్లిదండ్రులు తమ కుమార్తెను మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి తీసుకువచ్చి, గ్రీవెన్స్ కార్యక్రమంలో తమకు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారికి మున్సిపల్ కమిషనర్ గారు పేరు పెట్టాలని కుటుంబ సభ్యులు కోరగా, కమిషనర్ అభిషేక్ అగస్త్య సంతోషం వ్యక్తం చేస్తూ చిన్నారికి 'జస్వికశ్రీ' అని నామకరణం చేశారు. చిన్నారి సంపూర్ణ ఆరోగ్యంతో, సంతోషంగా ఎదగాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి సకాలంలో స్పందించి వైద్య సహాయం అందేలా కృషి చేసిన కమిషనర్ కు చిన్నారి కుటుంబ సభ్యులు కృతజతలు తెలిపారు.

# చండూరు 'ప్రజావాణి'కి 3 దరఖాస్తులు

**చండూరు,ఆగస్టు17(వుదయం):**

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి 'ప్రజావాణి'కి ప్రజల నుంచి స్పందన లభించింది. మండల ప్రత్యేక అధికారి నాగమేల్లేశం ఆధ్వర్యంలో, నోడల్ అధికారి బి.యాదగిరి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. మొత్తం 3 దరఖాస్తులు వచ్చినట్లు నోడల్ అధికారి తెలిపారు.

రెవెన్యూ శాఖ: 1, నీటిపారుదల శాఖ (ఇరిగేషన్): 1

గృహనిర్మాణ శాఖ: 1,ప్రజావాణిలో బాధితుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను అధికారులు వెంటనే సంబంధిత శాఖల వారీగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి, బాధితులకు రసీదు (అక్నాలెడ్జ్‌మెంట్) అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు తెలంగాణ ఆడబిడ్డల ఉసురు తగులుతుంది

**మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు**

**అశ్వారావుపేట ,ఆగస్టు 17, (వుదయం ప్రతినిధి)**

అశ్వరావుపేటలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పత్రికా ముఖంగా మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ నిలిపివేసిన కాంగ్రెస్ విరుచుకుపడ్డారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ఆడబిడ్డలు ఆనందంగా జీవించాలని కలలు కని, ప్రాణాలకు తెగించి ఉద్యమించి కేసీఆర్ తెలంగాణ సాధించారని అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎన్ని ఉద్యమాలు చేయాల్సి వచ్చినా వెనుకడుగు వేయకుండా, ఎందరో అమరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో నేడు ప్రజావ్యతిరేక పాలన కొనసాగుతోందని తాటి వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం సాధించుకున్న తెలంగాణలో పేద కుటుంబాలపై భారం పెంచడం, ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచే పథకాలకు ఆటంకాలు కల్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఆడపిల్ల అంటే ఇంటికి భారం కాదని, ఆడబిడ్డ ఇంటికి మహాలక్ష్మి అని భావించిన నాయకుడు కేసీఆర్ అని తాటి పేర్కొన్నారు. ఆడబిడ్డను కన్న తల్లిదండ్రులు ఆమె వివాహ సమయంలో ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే గొప్ప ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.

# మైనర్ బాలిక వివాహంపై విచారణకు ఫిర్యాదు

**మునగాల, ఆగస్టు 17 (వుదయం):**




మునగాల మండలం విజయరాఘవపురం గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికకు వివాహం జరిగిందంటూ ప్రజావాణిలో, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు అందడంతో అధికారులు విచారణ చేపట్టారు. మునగాల మండల కేంద్రానికి చెందిన తన్నీరు నారాయణ కుమారుడు వేణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బాలికకు వివాహం జరిగిందా? లేదా? అనే అంశంపై సమగ్ర విచారణ జరపాలని నిర్ణయించారు. ఈ మేరకు సోమవారం మునగాల పోలీస్ స్టేషన్‌లో అంగన్వాడీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ కోట సూర్యకళ ఎస్సై సంజీవరెడ్డికి ఫిర్యాదు అందజేశారు. బాలిక వయస్సు, వివాహం జరిగినట్లు వచ్చిన ఫిర్యాదులోని వాస్తవాలు, సంబంధిత పరిస్థితులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా కోట సూర్యకళ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిర్యాదుపై విచారణ చేపట్టేందుకు పోలీసులకు దరఖాస్తు అందజేసినట్లు తెలిపారు. బాల్య వివాహాల నివారణకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆమె వెంట చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మీరా, ఐడీపీఎస్ హెల్ప్‌లైన్ సిబ్బంది విద్యాసాగర్, వంశీ తదితరులు పాల్గొన్నారు. దరఖాస్తును స్వీకరించిన ఎస్సై సంజీవరెడ్డి మాట్లాడుతూ, ఫిర్యాదుపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించి సంబంధిత అధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.

# ఎన్కపల్లి లో రోడ్డుపై నిలిచే వర్షపు నీటికి శాశ్వత పరిష్కారం చూపాలి



**మహాదేవపూర్:ఆగస్టు 17(వుదయం ప్రతినిధి)**

మహాదేవపూర్ మండలం ఎన్కపల్లి గ్రామంలో రోడ్డుపై నిలిచే వర్షపు నీటికి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు వర్షం పడిన ప్రతిసారి రోడ్డుపై నీరు నిలిచిపోతుందని దానికి తోడు పశువుల పేడ మరియు చెత్త కారణంగా రహదారి అధ్వానంగా మారిందని గ్రామంలోని పలు వీధుల్లో వీధి లైట్లు లేకపోవడంతో చీకటి పడిన తర్వాత ప్రజలు బయటకు వెళ్లడానికి భయభ్రాంతులకు గురవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు చిన్నపిల్లలు పాఠశాలకు వెళ్లేటప్పుడు, వృద్ధులు రోడ్డుపై నడిచేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని దోమలు వ్యాప్తి చెంది అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పాలకులతో పాటు సంబంధిత అధికారులు,రోడ్డుపై నిలిచే వర్షపు నీటికి శాశ్వత పరిష్కారం చూపాలి అని రహదారిని వెంటనే శుభ్రపరిచి, డ్రైనేజీ సౌకర్యం కల్పించాలి అని ప్రజల రక్షణ కోసం వీధి లైట్ లు వెంటనే ఏర్పాటు చేయాలి అని ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల హామీల మేరకు తులం బంగారం ఇవ్వాలి

- కల్యాణ లక్ష్మి,షాదీముబారక్ పథకాలను అమలు చేయాలి
- రిపోర్టర్ పై దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి



**భూపాలపల్లి:ఆగస్టు 17(వుదయం విలేకరి)**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని నిలిపివేయడాన్ని నిరసిస్తూ సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బీఆర్ఎస్ మహిళా విభాగంలో చేపట్టిన భారీ ధర్నా,రాస్తారోకో కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు రిపోర్టర్ పై దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలు ధరించి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి ఆడ బిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి పదేళ్లపాటు అమలు చేసిందన్నారు అయితే ప్రస్తుత ప్రభుత్వం కోర్టుల్లో సరైన వాదనలు వినిపించకపోవడంతో పథకంపై ఆంక్షలు వచ్చే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.పథకాన్ని యథావిధిగా కొనసాగించడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎకరాకు రూ.15 వేల ఆర్థిక సాయం,రైతు బీమా వంటి హామీలను కూడా అమలు చేయాలన్నారు. రైతు బీమా ప్రీమియం చెల్లించకపోవడంతో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత ప్రభుత్వాన్ని విమర్శించడానికే సమయం కేటాయించకుండా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని సూచించారు తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన పోరాటాన్ని గుర్తించాలని అన్నారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో రైతులకు సాగునీరు, ఎరువులు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాటలతో, ఎదురుదాడులతో ప్రజలకు ఇచ్చిన హామీల నుంచి తప్పించుకోలేదని మాజీ ఎమ్మెల్యే గండ్ర హెచ్చరించారు. ఇప్పటికైనా వాస్తవాలకు దగ్గరగా పాలన సాగిస్తూ ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాపాక సోమయ్య మృతి పార్టీకి తీరని లోటు

**భౌతిక కాయానికి పూలమాల వేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

రాయపర్తి ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి ): మండలం కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాపాక సోమయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,తో రూరల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, టీపీసీ కృష్ణమాచార్యులు, కుందూరు ప్రమీల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, కొండూరు గ్రామ సర్పంచ్ రాయిని యాకయ్య, ఏఎంసీ డైరెక్టర్ ఖజామియా, గిరగని రాజు, చిట్యాల వెంకన్న, కోలుకొండ ప్రశాంత్, నాజర్, కత్తి నరేష్, కర్నె యాకయ్య, నాగభూషణం, నిశాంత్ రావు, వెంకన్న, అనిల్, కుమార్, సత్తయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



## 50 లీటర్ల గుడుంబా స్వాధీనం

**భూపాలపల్లి:ఆగస్టు 17(వుదయం విలేకరి)**

భూపాలపల్లి జిల్లా అడవిముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని నిమ్మగూడెం గ్రామంలో ముత్తారం ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలోని సోమవారం సివిల్ సిబ్బంది మరియు తెలంగాణ స్పెషల్ పోలీస్ సిబ్బందితో కలిసి గుడుంబా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో ఇద్దరు నిందితుల వద్ద నుంచి సుమారు 50 లీటర్ల గుడుంబాతో పాటు గుడుంబా తయారీకి వినియోగించే బెల్లం పానకం స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేయడం జరిగింది.అక్రమ గుడుంబా తయారీ, రవాణా మరియు విక్రయాలపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక దాడులు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

# సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ అధికారుల సంఘం



**వరంగల్ క్రైం, ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి) :**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతనంగా ఎన్నికైన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు సోమవారం రోజున వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతను సీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీకి మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల నోడల్ అధికారి, అదనపు డీసీపీ ప్రభాకర్‌రావు నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు కె. కరుణాకర్, ఉపాధ్యక్షులు బి. సతీష్, బి. శరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఇ. వీరభద్రరావులతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను పోలీస్ కమిషనర్‌కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా సీపీ ఎన్. శ్వేత నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణమే స్పందించి, వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేసుకుంటూ అండగా నిలవాలని కార్యవర్గ సభ్యులకు సీపీ సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులైన అదనపు డీసీపీ శ్రీనివాస్, ఏసీపీలు నాగయ్య, సదయ్య, నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిజంలో ఉపాధి అవకాశాలు ఎక్కువ




**కాజీపేట, ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి) :**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం "జర్నలిజంలో ఆధునిక ధోరణులు" అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ పత్రికలు, ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాలు విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో జర్నలిజం రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని అన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అధ్యక్షత వహించిన డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ జర్నలిజం విద్యార్థులకు పత్రికలు, ప్రసార మాధ్యమాలతో పాటు డిజిటల్ మీడియా రంగంలోనూ అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని అన్నారు. ముఖ్య వక్త ఆకేరు మీడియా సంస్థ అధిపతి సుధాకర్ మాట్లాడుతూ జర్నలిజంలో వస్తున్న నూతన ధోరణులు, ఎదురవుతున్న సవాళ్లు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వార్తా రచన, సమాచార సేకరణ, సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ మంద శ్రీనివాస్, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ శేషు, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ విజయకుమార్, బండి శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ భవనం మంజూరు చేయాలని వినతి

**మహాదేవపూర్: ఆగస్టు 17(వుదయం ప్రతినిధి)**



మహాదేవపూర్ మండల కేంద్రంలో నూతన గ్రంథాలయ భవనం మంజూరు మంజూరు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు లింగాల రామయ్య, మెరుగు లక్ష్మణ్,సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మండలంలో వందలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని, సరైన స్టడీ మెటీరియల్స్, గ్రంథాలయ వసతి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మండల కేంద్రంలోని చౌకిదార్ చౌరస్తా (వేప చెట్టు వద్ద) అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలంలో నూతన భవనం నిర్మించి, అవసరమైన పుస్తకాలు, దినపత్రికలతో పూర్తి స్థాయి లైబ్రరీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సర్పంచ్ అనూషకుమార్

**ఖానాపురం, ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని రంగాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని గ్రామ సర్పంచ్ పిండి అనుషకుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ రుచి చూసి చాలా బాగుందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వ విద్యార్థులకు మెరుగైన విద్యను ఉపాధ్యాయులు అందిస్తూ చదువుతోపాటు వివిధ రకాల క్రీడల్లో రాణించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని సర్పంచ్ ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం పాఠశాల పరిసర ప్రాంతాలను క్షుణంగా సర్పంచ్ పరిశీలించారు, పాఠశాలకు గ్రామపంచాయతీ నుండి ఎలాంటి సహాయ సహకారం కావాలన్నా చేయడానికి సర్పంచ్ పాలకవర్గం ముందు ఉంటదని ఉపాధ్యాయులకు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అభేదాబేగం, వార్డు సభ్యుడు నరసింహ, గ్రామస్తులు బందారపు శ్రీనివాస్, రాజారాం, వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మధ్యాహ్న భోజన వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి సైనికుడిలా కష్టపడి పనిచేసిన అశోక్ కు కాంగ్రెస్ లో దక్కిన గౌరవం

**గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు**

**జయశంకర్ భూపాలపల్లి, ఆగస్టు 17(వుదయం జిల్లా ప్రతినిధి)**



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సైనికుడిలా పనిచేసిన కట్కం అశోక్ కు పార్టీలో గౌరవం దక్కిందని భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అన్నారు సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని మాడ గెస్ట్ హౌస్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన అశోక్ కు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజబాబు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల కాలంగా పార్టీ సిద్ధాంతాల ప్రకారం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఒక సైనికుడిగా పనిచేసిన అశోక్ కు పార్టీ మండల అధ్యక్ష పదవి వరించడం జాతీయ కాంగ్రెస్ పార్టీలో అరుదైన గౌరవం దక్కినట్టే అని అన్నారు. చిన్న వయసులోనే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా అశోక్ ను కార్యకర్తలందరూ ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా నియమికమైన కట్కం అశోక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుకు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతూ పార్టీ ప్రతిష్ఠను మరింత పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు కాంగ్రెస్ పార్టీ సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మాజీ అంబట్ పల్లి సర్పంచ్ విలాస్ రావు,మాజీ ఎంపీపీ బి రాణిబాయి రామారావు,మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్,నాయకులు బుర్రి శివరాజ్, మోతే సాంబయ్య,ఎండీ హబీబ్ ఖాన్,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కట్కం అశోక్ కు మైనారిటీ నాయకుల ఘన సన్మానం

**మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**మహాదేవపూర్, ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి)**



కాంగ్రెస్ పార్టీ నూతన మహాదేవపూర్ మండల అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా కట్కం అశోక్ ను మైనారిటీ నాయకులు సోమవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్న నిజాయితీ గల నాయకునికి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం పట్ల మైనారిటీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.అన్ని విధాల అర్హుడైన నాయకుడికి ఈ పదవిని కేటాయించినందుకు గాను రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల అధ్యక్షుడు కట్కం అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మంత్రి శ్రీధర్ బాబు,టి పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబుకు, పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, మైనారిటీల సంక్షేమానికి మరియు మండల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ బ్లాక్ కాంగ్రెస్ మహాదేవపూర్ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి,మైనారిటీ నాయకుడు ముజాహిద్ ఖాన్,సీనియర్ జర్నలిస్ట్ మీర్జా ముబీన్ ఆహేమ్మద్ బేగ్, పాటు పలువురు పాల్గొన్నారు.

# సొంతింటి కలకు కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కం అశోక్**

**మహాదేవపూర్, ఆగస్టు 17(వుదయం ప్రతినిధి)**



నిరుపేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు కట్కం అశోక్ అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన స్వరూప కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు పూర్తికావడంతో గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కట్కం అశోక్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.సొంతింటి కల సాకారం కావడంతో స్వరూప కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.పేద మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు కృషి చేస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కట్కం అశోక్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాం అని ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతున్న మంత్రి శ్రీధర్ బాబు కృషికి కృతజ్ఞతలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు అస్రార్ ఖురైషి, ఉపసర్పంచ్ శ్రీజ సంతోష్,సీనియర్ నాయకులు శివరాజ్, సాంబయ్య, తుంగల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి సన్మానం



**భూపాలపల్లి: ఆగస్టు 17(వుదయం విలేకరి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతనంగా నియమితుడైన కట్కం అశోక్ ను మహాదేవపూర్ మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పద్మశాలీలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటున్నారని, పద్మశాలి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పలువురు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పేర్ని గట్టు స్వామి,జిల్లా జనరల్ సెక్రెటరీ మాచర్ల కిరణ్, మహాదేవపూర్ మండల అధ్యక్షుడు పంతకాని సమ్మయ్య, మహాదేవపూర్ పట్టణ అధ్యక్షుడు పంతకాని రాజు,బేగ్లూర్ గ్రామశాఖ అధ్యక్షుడు దూలం సమ్మయ్య, కాళేశ్వరం గ్రామశాఖ అధ్యక్షుడు మాచెర్ల సత్తయ్య, అంబట్ పల్లి గ్రామశాఖ అధ్యక్షుడు పినగాని రమేష్, సూరారం గ్రామశాఖ అధ్యక్షుడు శామాల సమ్మయ్య,పద్మశాలి సంఘం మహిళా నాయకురాలు భాగ్య, పద్మశాలి సంఘము నాయకులు బాల్నే సమ్మయ్య, మాచర్ల అరుణ్, దూలం రాజయ్య, దోమల ప్రవీణ్ కుమార్, దూలం నగేష్, కొండే దేవేందర్, శ్రీరాముల శ్రీనివాస్, గోరంట్ల రాజు, సభని వెంకటస్వామి పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్లలో గర్భిణుల వివరాలు నమోదు చేయాలి

**జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రజిత**



**హనుమకొండ టౌన్, ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి) :**

స్కానింగ్ కోసం వచ్చే ప్రతీ గర్భిణీ స్త్రీ పూర్తి వివరాలను ఫామ్-ఎఫ్ (Form-F) నివేదికలోనూ, ఆన్‌లైన్ పోర్టల్‌లోనూ తప్పనిసరిగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా మాతా శిశు సంక్షేమ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రజిత ఆదేశించారు. సోమవారం ఆమె హనుమకొండ, పరకాలలోని పలు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసి, రిజిస్ట్రేషన్లు, ఫీజు రశీదులు మరియు స్కానింగ్ నివేదికలను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రజిత మాట్లాడుతూ పిండం ఆరోగ్య స్థితిని, లోపాలను తెలుసుకోవడానికి మాత్రమే స్కానింగ్ నిర్వహించాలని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం తీవ్ర నేరమని, చట్టాన్ని ఉల్లంఘిస్తే 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా తప్పదని హెచ్చరించారు. లింగ నిర్ధారణ పరీక్షలపై సరైన సమాచారం అందించిన వారికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రూ. 50,000 పారితోషికం అందజేస్తామని తెలిపారు. ఫిర్యాదుల కోసం 6300030940 అనే ప్రత్యేక మొబైల్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు.అనంతరం శాయంపేట, కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ పద్మజ, సందీప్ పాల్గొన్నారు.

# దళిత విలేఖరి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**భూపాలపల్లి ఆగస్టు 17 వుదయం ప్రతినిధి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన దళిత విలేఖరి ఆర్ బీ న్యూస్ రిపోర్టర్ పుల్ల రవితేజ పై దాడి చేసిన వ్యక్తులను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు అత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మరియు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ అంబాల చంద్రమౌళి మాదిగ అన్నారు. అలాగే దళిత విలేకరిపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలి లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహిస్తామని చంద్రమౌళి మాదిగ అన్నారు.అలాగే భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు కి చిత్తశుద్ధి ఉంటే ముక్కిరాల మధువంశీ మరియు మింగిని నటరాజ్ బొజ్జం వేణు నీ కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే దాడి చేసిన ఈ ముగ్గురితోపాటు మరో ఇద్దరిని కూడా గుర్తించి వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం . కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దోర్నాల రాజేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నేరుపటి అశోక్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు

మంద తిరుపతి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సిరిపంగా చంటి మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విజేతలతో ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి




- సీబీఎస్ఈ ఖో- ఖో క్రీడా పోటీల్లో ఏకశిల విద్యార్థుల హవా
- బాలుర ఏపీ, తెలంగాణ సీబీఎస్ఈ క్లస్టర్ పోటీల్లో ప్రథమ స్థానం
- ఇదివరకే ప్రథమ స్థానంతో సత్తా చాటిన బాలికలు

**వరంగల్, ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి) :**

ఏపీ,తెలంగాణ సీబీఎస్ఈ క్లస్టర్–7 ఖో–ఖో ఛాంపియన్‌షిప్ బాలుర విభాగంలో ఐనవోలు మండలం పున్నేలుకు చెందిన ఏకశిల హై స్కూల్ బాలుర జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. మెదక్ జిల్లా తూప్రాన్ లోని ఒలంపియా పాఠశాలలో ఈ నెల 8 నుంచి 10 వరకు జరిగిన ఖో–ఖో క్లస్టర్ పోటీల్లో 12 మందితో ఏకశిల హైస్కూల్ జట్టు పాల్గొంది. మొత్తం పోటీల్లో 84 జట్లు తలపడగా అద్భుతమైన ఆటతీరు కనబరిచిన ఏకశిల హైస్కూల్ బాలుర జట్టు విజయకేతనం ఎగురవేసి ప్రథమ స్థానంలో నిలిచారు. కాగా గత కొన్ని రోజుల క్రితం ఇదే పోటీల్లో ఏకశిల బాలికల జట్టు పాల్గొని ప్రథమ స్థానంలో నిలవడం గమనార్హం. ఈ ఘనతను సాధించిన సందర్భంగా విజేతలను ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి షీల్డు లు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపడం హర్షణీయమన్నారు. కాగా 24 మంది విద్యార్థులతో కూడిన రెండు జట్లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. తమిళనాడులోని కాంచీపురం వీలమ్మల్ విద్యాలయ, సినీర్ కుప్పంలో సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 4 వరకు జరిగే జాతీయ స్థాయి సీబీఎస్ఈ పోటీల్లో జట్లు పాల్గొంటాయని ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ

ఏకశిల విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. అందుకు అనుగుణంగానే ఉన్నతస్థాయి ప్రమాణాలను పాటిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.డి. బాబా,వైస్ ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ , ఇంచార్జి వ్యాయామ ఉపాధ్యాయుడు నర్సయ్య, కోచ్ రజినీకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేయండి

**భూపాలపల్లి ఆగస్టు 17 వుదయం ప్రతినిధి**



హైదరాబాదులోని అంబేద్కర్ సచివాలయం ఎదురుగా జరగబోయే సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సర్దార్ సర్వాయి పాపన్న కాస్య విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ పిలుపు నిచ్చారు. హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ తో విగ్రహ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతు గత 25 ఏళ్లుగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం నగరం నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరంలో కాస్య విగ్రహం ప్రతిష్టించాలని వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తేనే ప్రభుత్వం పాలకులకు గుర్తించి నేటికి పాపన్న విగ్రహం నెలకొల్పటం హర్షనియమని రాబోయే రోజుల్లో కుడా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పలు సమస్యలు సాధించుకోవాలని బిక్షపతిగౌడ్ అన్నారు. ఈ సభలో కుడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు గీత వృత్తి దారుల సమస్యలపై స్పందిస్తారనే నమ్మకం ఉందని ఆశభావం వ్యక్తం చేసారు గత మూడు సంవత్సరాలు గా గీత వృత్తిదారుల ఎక్స్గ్రెషియా పెండింగ్ లో ఉందని ఈ సభలో విడుదల చేయాలని అలాగే జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని అలాగే 50ఏళ్ళు నిండిన గీత వృత్తి దారులకు పెన్షన్ మంజూరు చేయాలని చెట్టు మీది కెళ్ళి పడ్డ గీత వృత్తి దారులకు సదరం సటిఫికెట్ సులభ తరం చేసి 10వేల ఎక్స్గ్రెషియా ను 2లక్షలకు పెంచాలని 5 లక్షలది 6లక్షలు చేయాలని చనిపోయిన కుటుంబాలకు 5లక్షలు ఇచ్చేది 10 లక్షలకు పెంచాలని గతంలో చెట్టుమిది కెళ్లి పడ్డావారికి తక్షణ సహాయం క్రింద 10వేలు చనిపోతే 25వేలు కార్పొరేషన్ ద్వారా ఇచ్చేదని ఆది తిరిగి పునరుద్దరించాలని బిక్షపతి గౌడ్ అన్నారు ఈయొక్క విగ్రహావిష్కరణ సభకు ముఖ్యఅతిధులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాజీ మంత్రులు ఏమ్మెల్యే లు ఎంపీలు వస్తున్నారని ఈ సభను విజయవంతం చేయాలని బిక్షపతి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రవికుమార్ గౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రేజిడెంట్ పల్సం సోమన్న గౌడ్ రాష్ట్ర కోశాధికారి రెగటి నాగరాజు గౌడ్ తది తరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పుల్ల రవితేజ పై దాడిని తీవ్రంగా ఖండించిన టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్

**భూపాలపల్లి ఆగస్టు 17 వుదయం ప్రతినిధి**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన ఆర్ బి న్యూస్ జర్నలిస్ట్ పుల్ల రవితేజ ఆదివారం రాత్రి జరిగిన దాడిని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ తీవ్రంగా ఖండించారు. దాడిలో గాయపడి భూపాలపల్లి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ పుల్ల రవీందర్‌ను రవి పటేల్ పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, జర్నలిస్టుపై జరిగిన దాడి అత్యంత దురదృష్టకరమని, దీనిని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. చిట్యాల మండలంలో గతంలో కూడా ఒక బీసీ బిడ్డపై దాడి జరిగినప్పుడు తాను బాధితుడికి అండగా నిలబడి న్యాయం కోసం పోరాడానని, ఇప్పుడు ఒక దళిత బిడ్డపై జరిగిన దాడిని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని రవి పటేల్ పేర్కొన్నారు. కులం, వర్గం, రాజకీయాలకు అతీతంగా బాధితులకు అండగా నిలబడి న్యాయం కోసం పోరాడటమే తమ పార్టీ విధానమని అన్నారు. జర్నలిజం ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమని, వార్తలను సేకరించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువచ్చే జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడటం ప్రజల సమాచార హక్కుపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేయడమేనని అన్నారు. ఈ ఘటన భూపాలపల్లి ప్రాంతంలోని శాంతిభద్రతల పరిస్థితిపై ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా, సమగ్రంగా దర్యాప్తు చేపట్టాలని, దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని రవి పటేల్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పత్రికా స్వేచ్ఛను, జర్నలిస్టుల భద్రతను కాపాడటం ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగమని పేర్కొంటూ, జర్నలిస్ట్ పుల్ల రవీందర్‌కు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తుందని రవి పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ జిల్లా వ్యవసాయ శాఖ విభాగం అధ్యక్షుడు పింగిడి శంకరయ్య, శ్రీకాంత్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీరు లేక ఎండిపోయిన పంటలు

- పర్వతగిరి - సిత్య తండాలో పర్యటించి ఎండిన పంటలను పరిశీలించి, రైతు రమావత్ భిక్ష తదితరులకు ధైర్యం చెప్పిన మాజీ మంత్రి ఎర్రబెల్లి
- కెనాల్ కాల్వ ద్వారా నీళ్లు వెంటనే విడుదల చేయాలి
- నీరు విడుదల చేయని పక్షంలో ఎస్ఈ ఆఫీస్ ముందు ధర్నాకైన సిద్ధం

**పర్వతగిరి, ఆగస్టు 17 ( వుదయం ప్రతినిధి ):**

పాలకుర్తి నియోజకవర్గ పర్యటనకు వెళ్తున్న సందర్భంలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సిత్య తండాలో ఎస్ ఆర్ ఎస్ పి కాలువ నుండి నీటి విడుదల చేయక ఎండిపోయిన పంట పొలాలను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉన్న రైతు రమావత్ భిక్ష పొలంలో బోరును, పక్కనే అనుకొని ఉన్న చెక్ డ్యామ్ ను పరిశీలించి సాగు నీరు అందక ఎండిపోయిన నారు మడిని చూసి మాజీ మంత్రి ఎర్రబెల్లి అవేదనకు గురయ్యారు. గత పది ఏండ్ల పాలనలో ఈ సంవత్సరం రైతులకు వచ్చిన దుస్థితి ఎన్నడూ రాలేదని రైతులు రమావత్ భిక్ష, కిషన్ అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతులను సంతోషంగా ఉన్నామని సంవత్సరంలో మూడు పంటలు పండించే వాళ్లమని ఎర్రబెల్లికి రైతులు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ సమయానికి రైతు బంధు, ఎరువులు, కరెంట్, సాగు నీరు అందించి మమ్మల్ని కంటికి రెప్ప వలె బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ కాపాడుకున్నారని అన్నారు, కానీ ఈ కాంగ్రెస్ రేవంత్ సర్కార్ లో మాత్రం రైతులకు కన్నీరే మిగిలిందని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి కళ్లు తెరిచి నష్టపోతున్న రైతుల గురించి ఆలోచించి ఎస్ ఆర్ ఎస్ పి కాలువ ద్వారా సాగునీరు విడుదల చేసి రైతులకు అండగా నిలబడాలని కోరారు.నిరు విడుదల చేయని పక్షంలో ఎస్ఈ ఆఫీస్ ముందు ధర్నాకైన సిద్ధం అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రభుత్వం ను హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ యం. మనోజ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,ఏయంసీ మాజీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జీతేందర్ రెడ్డి,ఏయంసీ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్,మాజీ మండల అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్,మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ కో ఆప్షన్ ఎంపీటీసీ ఎండీ షాబీర్ పాషా, సర్పంచులు గుగులోతు భద్రమ్మ వీరన్న, నరేష్, ఎలికట్టే వేణు,మండల సీనియర్ నాయకులు చీమల బిక్షపతి,బొట్ల మధు,మధుకర్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ దొమ్మటిలక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ బండి సంతోష్,గడ్డి యాకయ్య,నాయకులు దొమ్మటి రాజు, యూత్ మరియు సోషల్ మీడియా నాయకులు రైతులు తదితరులు ఉన్నారు.





## రైతు గోస పట్టాన్ని కాంగ్రెస్ సర్కార్.. పంటలు ఎండుతున్న చలనం లేదు!

**రైతు పక్షాన బిఆర్ఎస్ పోరాటం రేవంత్ సర్కార్ ఎర్రబెల్లి సవాల్**

**రాయపర్తి ఆగస్టు 17 ( వుదయం ప్రతినిధి):**

రైతుల పంటలు నీటి లేక ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పాలకుర్తి ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.రైతుల సాగునీటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఆయన సోమవారం మైలారం సబ్ స్టేషన్ కెనాల్ నుంచి మదూరు కెనాల్ వరకు భారీ పాదయాత్ర చేపట్టారు.అనంతరం రైతులతో కలిసి నేషనల్ హైవేపై ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. "రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ సర్కార్ కు చీమ కుట్టినట్లు కూడా లేదు. పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చినా నీటిని విడుదల చేయకపోవడం దారుణం" అని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా సాగునీటి ప్రాజెక్టులను పరుగులు పెట్టించామని, నేడు అదే రైతు నీటి కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమైందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రైతులు ఎంతో శ్రమించి సాగు చేసిన పంటలు నీటి కొరతతో ఎండి పోకుండా వెంటనే సాగునీటిని విడుదల చేసి ఆదుకోవాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, తొర్రూర్ మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మండల నాయకులు నరసింహ నాయక్, ఈదునూరి ఐలయ్య, సీతారాములు, సురేందర్ రాథోడ్, వివిధ మండలాల కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మండల స్థాయి ప్రజావాణికి 20 దరఖాస్తులు

**లబ్ధిదారులతో ప్రజావాణి కార్యాలయం ప్రారంభం మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత**

**ఖానాపురం, ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి):**

మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి మొదటి రోజు 20 దరఖాస్తులు వచ్చాయని ఎనిమిది దరఖాస్తులు చేయూత పెన్షన్ కు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయని మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత తెలిపారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని తహసిల్దార్ నంగునూరి రమేష్, ఎంపీడీవో కలిసి లబ్ధిదారులచే కార్యాలయమును ప్రారంభించినట్లు తహసిల్దార్, ఎంపీడీవో తెలుపుతూ, ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రజల సమస్యలను మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులతో కలిసి సాధ్యమైనంత మేరకు సమస్యలను ఇక్కడే పరిష్కరించే విధంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల అనుసారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుపుతూ, ప్రజావాణి కార్యక్రమానికి మొదటి రోజు 20 దరఖాస్తులు వచ్చాయని అందులో ఎనిమిది దరఖాస్తులు చేయూత పెన్షన్స్ సంబంధించినవి ఉన్నాయని మిగిలినవి పంచాయతీరాజ్, రెవెన్యూ, విద్యుత్, గృహ నిర్మాణం, ఐసీడీఎస్ తో పాటు వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని వీటన్నిటినీ ఆయా శాఖల అధికారులతో కలిసి మండల పరిధిలోనే సమస్యలను పరిష్కరిస్తామని మండల పరిధిలోని పరిష్కారం కానీ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి లబ్ధిదారుల దరఖాస్తులను పంపిస్తామని ఎంపీడీవో లబ్ధిదారులకు తెలుపుతూ మండల వ్యాప్తంగా 18 శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారని ఎంపీడీవో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని మండల పరిధిలో ఏర్పాటు చేయడం మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని వివిధ పార్టీల నాయకులు ప్రజలు రైతులు మహిళలు వృద్ధులు జిల్లా కలెక్టర్ కు మండల అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 18 శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## అనారోగ్యంతో బాధపడుతున్న ప్రమోద్ కు మంత్రి శ్రీధర్ బాబు భరోసా

**సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్**

**మహాదేవపూర్: ఆగస్టు 17(వుదయం ప్రతినిధి)**

అనారోగ్యంతో బాధపడుతున్న మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన తాటిపెల్లి ప్రమోద్ కు మంత్రి శ్రీధర్ బాబు 3,50,000 ఎల్ ఓ సి మంజూరు చేసి భరోసా కల్పించి ఆదుకున్నారు అని పెద్దంపేట గ్రామ సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్ అన్నారు. తాటి పెల్లి ప్రమోద్ నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు

తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం బాధితునికి 3,50,000 ఎల్ ఓ సి, మంజూరు చేయించి మంత్రి ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగిందని తెలిపారు బాధితునికి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యుల తోపాటు గ్రామ సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్ ధన్యవాదలు తెలిపారు.

## ఐటిఐ, పాలిటెక్నిక్ కాలేజీల విలీన జీవోను రద్దు చేయాలి

**జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**

**హనుమకొండ, ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి) :**

ఐటిఐ, పాలిటెక్నిక్ మరియు వొకేషనల్ కాలేజీలను 'యాంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' పరిధిలోకి విలీనం చేస్తూ ప్రభుత్వం G.O. Ms No.97 (శక్తి) ని వెంటనే రద్దు చేయాలని ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం హన్మకొండ కలెక్టర్‌కు ఎఐడిఎస్ఓ తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐడిఎస్ఓ నాయకులు మాట్లాడుతూ... వేర్వేరు సిలబస్, కోర్సు వ్యవధి కలిగిన విద్యాసంస్థలను యాంత్రికంగా విలీనం చేయడం వల్ల విద్యా నాణ్యత తీవ్రంగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల సర్టిఫికెట్ల విలువ, ప్రవేశాలు మరియు ఉద్యోగ అవకాశాలపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.




## ఎస్సారెస్పీపై అవగాహన లేకుండా పాదయాత్రలా? రైతుల పేరుతో రాజకీయాలు వద్దు

**మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి**

**రాయపర్తి, ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి):**

ఎస్సారెస్పీ ప్రాజెక్టు నీటి లభ్యత, నిల్వలు, కాల్వల ద్వారా నీటి సరఫరా విధానంపై కనీస అవగాహన లేకుండా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేపడుతున్న పాదయాత్ర రైతుల ప్రయోజనం కోసం కాదని, రాజకీయ ప్రచారం కోసమేనని రాయపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి విమర్శించారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు రైతుల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.రైతుల సమస్యలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రాజెక్టుల వద్దకు వెళ్లి నీటి నిల్వలు, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో వివరాలను పరిశీలించాలని రవీందర్‌రెడ్డి సూచించారు.ఎస్సారెస్పీకి ప్రధాన నీటి వనరు గోదావరి కాగా, పోచంపాడ్ వద్ద ఉన్న శ్రీరాంసాగర్ రిజర్వాయర్ నుంచి కాకతీయ ప్రధాన కాలువకు నీటిని విడుదల చేస్తారని తెలిపారు. కాకతీయ కాలువ ద్వారా వివిధ ప్రాంతాలకు సాగునీరు చేరుతుందని, ఈ వ్యవస్థపై అవగాహన లేకుండా కాల్వలో నీరు కనిపించడం లేదంటూ పాదయాత్రలు చేయడం ప్రజలను మభ్యపెట్టడమేనన్నారు.ప్రాజెక్టులో నీరు అందుబాటులో ఉండి ప్రభుత్వం రైతులకు విడుదల చేయకపోతే అప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, అయితే నీటి నిల్వల వాస్తవ పరిస్థితిని తెలుసుకోకుండా రైతుల పేరుతో రాజకీయ యాత్రలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితికి గత పాలకులే బాధ్యత వహించాలని, ప్రాజెక్టు నిర్మాణ తీరు, ప్రస్తుతం ఎదురవుతున్న సమస్యలపై ప్రజలకు ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం, సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోందని రవీందర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకుల్లో ఆందోళన మొదలైందని, అందుకే పాదయాత్రల పేరుతో రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఈ నెల 15న నమోదైన వివరాల ప్రకారం ఎస్సారెస్పీకి 1,013 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా, కాకతీయ కాలువ ద్వారా 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు నీటిమట్టం 1,079.50 అడుగులు, నీటి నిల్వ దాదాపు 43.669 టీఎంసీలుగా నమోదైందని పేర్కొన్నారు.

## నూతన డీపీఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన బండి పల్లవి

**హనుమకొండ, ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి) :**



హనుమకొండ జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారిణి (DPRO)గా బండి పల్లవి సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆమె జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమాచార శాఖ ద్వారా ప్రజలకు వేగంగా, సమర్థవంతంగా చేరవేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతన డీపీఆర్వో పేర్కొన్నారు. పల్లవికి జిల్లా స్థాయి అధికారులు, సమాచార, పౌర సంబంధాల కార్యాలయ సిబ్బంది, పలువురు విలేకరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల ఇన్చార్జ్ ఎంఈఓగా వెంకట్రామ్

**ఖానాపురం, ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి):**



ఖానాపురం మండల ఇన్చార్జ్ ఎంఈఓగా వెంకట్రామ్ సోమవారం ఎమ్మార్సీ కార్యాలయంలో బాధ్యతలను చేపట్టినట్లు ఇంచార్జ్ ఎంఈఓ తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఇన్చార్జి ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు తోడ్పాటును అందించాలని తెలుపుతూ, ఉపాధ్యాయులు విద్యాశాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేసి విద్యార్థులలో మెరుగైన ఫలితాలను తీసుకురావాలని సూచించారు.

## బాసాని వెంకటమ్మ పార్థీవ దేహానికి నివాళులు

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**పర్వతగిరి , ఆగస్టు 17 ( వుదయం ప్రతినిధి ):**



పర్వతగిరి మండల కేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం బాసాని వెంకటమ్మ మృతి చెందగా వారి కుమారులు బాసాని శ్రీనివాస్, బాసాని రాజేష్ లను పరామర్శించి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, వార్డు సభ్యులు తుంగ రాజు, కొప్పు రాజు, ఇస్లావత్ హరీష్, బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు, నాయకులు రంగు కుమార్ (పర్టిలైజార్) చింతపట్ల సునీల్ రావు సకినాల వెంకన్న ఎండీ శంశోద్దీన్, జంగ వీరమల్లు దొనికేన రాజు, పైండ్ల రాజు మాడుగుల స్వామి, చిరుకొండ రమేష్, పున్నం రాజు, పొకల మధు, ఇజ్జగిరి గణేష్ అంబటి కుమార్, బందారపు రంజిత్, దుండి హరీష్, చిరుకొండ నర్సయ్య, పైండ్ల సతీష్, మాడుగుల అఖిల్ బోట్ల ప్రశాంత్, రాహూల్, శ్రీకాంత్, చందు, మణికంఠ, రాజు, శేశిరేఖ లు ఉన్నారు.

## నేడు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై బీఆర్ఎస్ ధర్నా..

**పర్వతగిరి,ఆగస్టు 17 ( వుదయం ప్రతినిధి ):**

కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే నిలిపివేసిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశాల మేరకు ఆగస్టు 18న ఉదయం 10 గంటలకు పర్వతగిరి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి రవీందర్ రెడ్డి

**ఖానాపురం, ఆగస్టు 17 (వుదయం ప్రతినిద):**

పీఆర్టీయూ జిల్లా నూతన అధ్యక్షుడిగా రెండవసారి ఈదునూరి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాకిరెడ్డి మహేందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నల్లగొండ, ఖమ్మం, వరంగల్ మూడు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సమక్షంలో ఎన్నుకున్నట్లు పిఆర్టీయూ యూనియన్ బాధ్యులు తెలిపారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శితో పాటు కార్యవర్గని ఎన్నుకున్నట్లు యూనియన్ బాధ్యులు తెలిపారు. నూతనంగా పిఆర్టీయూ జిల్లా అధ్యక్షుని, ప్రధాన కార్యదర్శికి కార్యవర్గానికి యూనియన్ బాధ్యులు ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ యూనియన్ బాధ్యులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమం

**పరకాల ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి):**



హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రానికి కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల రమణ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ అధ్యక్షతన భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. భారీ బైక్ ర్యాలీ పరకాల సాయిబాబా ఆలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్, బస్సు డిపో మీదుగా అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుంది. అనంతరం అక్కడ నిర్వహించిన సమావేశానికి గీత కార్మికులు, గౌడ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ రమణ మాట్లాడుతూ గౌడ సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.5,000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల పెన్షన్‌ను రూ.4,000కు పెంచాలని కోరారు. వృత్తిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన గీత కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇతర హామీలను కూడా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పెద్ద సంఖ్యలో గీత కార్మికుల పాల్గొనడం కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రజినీకాంత్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బండి సదానందం గౌడ్, మార్కా రఘుపతి గౌడ్, బుర్ర రాజమౌళి గౌడ్, గునిగంటి రవి గౌడ్, బుర్ర రామ్మూర్తి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నడికూడా మండల అధ్యక్షుడు పోషాల అశోక్ గౌడ్, పరకాల మండల ప్రధాన కార్యదర్శి గునిగంటి బిక్షపతి, ఉపాధ్యక్షులు రాపర్తి శ్రీధర్, ఆముదాలపెల్లి తిరుపతి, వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు, గౌడ సంఘాల నాయకులు, గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహదేవపూర్ లో మాజీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

**మహాదేవపూర్:ఆగస్టు 17(వుదయం ప్రతినిధి)**



అమెరికా పర్యటన అనంతరం తొలిసారి మహదేవపూర్ మండల కేంద్రానికి విచ్చేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ఘన స్వాగతం పలికారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ను శాలువాతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మహదేవపూర్ మండలంలో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ప్రియతమ నాయకుడికి ఆత్మీయ స్వాగతం పలికారు.అనంతరం అన్నారం గ్రామంలో పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఇటీవల వివిధ కారణాలతో బాధపడుతున్న కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట నాయకులు శ్రీపతి బాబు, నీర్ల ప్రభాకర్,సయ్యద్ సాజిద్, అలీమ్, సుంకే మధుకర్, వెన్నంపల్లి మహేష్, అడపా మల్లయ్య, రవి సాగర్, సత్యనారాయణ, ముత్తయ్య, ఇస్తియాక్ బేగ్, ఇబ్రహీం ఖాన్, పోత వెంకటస్వామి, కూరతోట రాకేష్, ఓదేలు, సంద్ర రాజు,తోపాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సోమారంలో వైభవంగా శివాలయ పునఃప్రతిష్టాపన

**వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**తొర్రూరు ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి):**



తొర్రూరు మండలం సోమారం గ్రామంలో నిర్వహించిన శివాలయం పునఃప్రతిష్టాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ... శివాలయం పునఃప్రతిష్టాపన సందర్భంగా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడం ఆనందదాయకమని పేర్కొన్నారు.ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐకమత్యాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,మండలం పార్టీ అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి,సీనియర్ నాయకుడు కుందూరు విద్యాకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పున్నం రామ్మూర్తి, యూత్ అధ్యక్షుడు ఘర్షల రాజేష్, కాంగ్రెస్ నాయకులు ఘర్షల శ్రీనివాస్, కరుణాకర్, మునిగేటి గిరిధర్,గద్దం గట్టుమల్లు,బోలే షావలి, నలమాస రాహుల్,భాష బోయిన నరేష్,కొరుపెల్లి రమేష్,మేడి వెంకన్న, ఇతర నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు మండలం సోమారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు నిర్వహించిన శివాలయం పునఃప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి పాల్గొన్నారు.

## నూతన బస్సు సర్వీస్ సేవలు ప్రారంభించిన సర్పంచ్

**భూపాలపల్లి ఆగస్టు 17 వుదయం ప్రతినిధి**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా రూరల్ మండలంలోని నందిగామ గ్రామపంచాయతీ పరిధిలోని పంది పంపుల గ్రామంలోనికి నూతనంగా బస్ సర్వీసు సేవలు స్థానిక గ్రామ సర్పంచ్ లవుడియా రాధిక రవీందర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ లౌడియ రాధిక రవీందర్ మాట్లాడుతూ పంది పంపుల గ్రామానికి బస్సు రావడం ఎన్నో ఏళ్ల కల అని అన్నారు. అదేవిధంగా బస్సు సర్వీసును మా పని పంపల గ్రామానికి సౌకర్యం కల్పించిన ఆర్టీసీ యాజమాన్యానికి మరియు ప్రత్యేక కృషి చేసిన నాయకులకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలోని ప్రజలు నూతన బస్సు సేవలను వినియోగించుకోవాలనికోరారు. ఈ బస్సు కాటారం నుండి యమనపల్లి సింగారం మీదుగా పంది పంపుల కు రావడం జరుగుతోందని తెలియజేశారు. అదేవిధంగా భూపాలపల్లి నుండి పస్రా కు వెళ్తున్న బస్సు సర్వీసు పంది పంపుల మీద వెళ్లాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో బస్సు డ్రైవర్ రాజిరెడ్డి కండక్టర్ పూజిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తుడిపై చెప్పుతో దాడి ఆరోపణలు

**ప్రజావాణిలో వినతి పత్రం మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్ అందజేత**

**పర్వతగిరి , ఆగస్టు 17 ( వుదయం ప్రతినిధి )**




పర్వతగిరి, గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఓ గ్రామస్తుడిపై ఉపసర్పంచ్ చెప్పుతో దాడి చేసినట్లు ఆరోపణలు రావడం కలకలం రేపింది. ఈ ఘటనపై విచారణ జరిపి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కల్లెడ గ్రామ మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్ మండల పంచాయతీ అధికారి (ఎంపీడీవో) పర్వతగిరికి ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. తన వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఆగస్టు 5న ఉదయం సుమారు 7.30 గంటల సమయంలో కల్లెడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల సమక్షంలో ఉపసర్పంచ్ దొమ్మటి సమ్మయ్య అలియాస్ కొమురయ్య ఓ గ్రామస్తుడిపై చెప్పుతో దాడి చేసినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం సోషల్ మీడియా, వార్తా మాధ్యమాల ద్వారా తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఇటువంటి ఘటనలు జరగడం గ్రామస్తుల గౌరవానికి, హక్కులకు భంగం కలిగించేలా ఉందని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఘటనపై సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారించిన అనంతరం తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనల మేరకు ఉపసర్పంచ్ పదవి నుంచి తొలగించే చర్యలు చేపట్టాలని ఎంపీడీవోను విజ్ఞప్తి చేశారు.

## పర్వతగిరి మండల స్థాయి ప్రజావాణికి 38 దరఖాస్తులు

**పర్వతగిరి , ఆగస్టు 17 (వుదయం ప్రతినిధి):**




పర్వతగిరి మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి మొదటి రోజు 38 దరఖాస్తులు వచ్చాయని ఎనిమిది దరఖాస్తులు చేయూత పెన్షన్ కు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయని మండల అభివృద్ధి అధికారి మాలోతు శంకర్ నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని డిప్యూటీ తహసిల్దార్ హారతి , ఎంపీడీవో కలిసి లబ్ధిదారులచే కార్యాలయమును ప్రారంభించినట్లు డిప్యూటీ తహసిల్దార్, ఎంపీడీవో తెలుపుతూ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రజల సమస్యలను మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులతో కలిసి సాధ్యమైనంత మేరకు సమస్యలను ఇక్కడే పరిష్కరించే విధంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల అనుసారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుపుతూ, ప్రజావాణి కార్యక్రమానికి మొదటి రోజు 38 దరఖాస్తులు వచ్చాయని అందులో ఎనిమిది దరఖాస్తులు హౌసింగ్ 8, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ 4, రెవెన్యూ డిపార్ట్మెంట్ 20, విద్యుత్ శాఖ 1, హెల్త్, మెడికల్, ఫ్యామిలీ 3, మైనారిటీ 1, అగ్రికల్చర్ 1 మొత్తం 38 సంబంధించినవి ఉన్నాయని వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని వీటన్నిటినీ ఆయా శాఖల అధికారులతో కలిసి మండల పరిధిలోనే సమస్యలను పరిష్కరిస్తామని మండల పరిధిలోని పరిష్కారం కానీ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి లబ్ధిదారుల దరఖాస్తులను పంపిస్తామని ఎంపీడీవో లబ్ధిదారులకు తెలుపుతూ మండల వ్యాప్తంగా 18 శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారని ఎంపీడీవో తెలిపారు.

### జపాన్ పర్యటనకు ఎంపికైన ఉపాధ్యాయుడు బొమ్మెర కుమారస్వామి

**అభినందనలు తెలిపిన ఎంఈఓ భిక్షపతి**

**పర్వతగిరి, ఆగస్టు 17 ( వుదయం ప్రతినిధి ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్పోజర్ విజిట్ లో భాగంగా మరియు ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం కొరకు జపాన్ పర్యటనకు ఎంపిక చేసిన ఉపాధ్యాయులలో పర్వతగిరి మండలం యుపిఎస్ దౌలత్ నగర్ పాఠశాల నుండి ఉపాధ్యాయుడు డాక్టర్ బొమ్మెర కుమారస్వామి ఎంపికవ్వడం అభినందనీయమని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి గారు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 05-09-2026 నుండి 12-09-2026 వరకు కొనసాగే ఈ విద్యా పర్యటనలో జపాన్ దేశంలోని విద్యా విధానాలు బోధన పద్ధతులు వినూత్న కార్యక్రమాలను అధ్యయనం చేయడం జరుగునని తెలిపారు.